తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
16 ఆగస్టు 2026

# చేర్యాల నకాశీ చిత్రకళకు గవర్నర్ ప్రశంసలు

- ఎట్ హోమ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న నకాశీ మాస్క్‌లు
- నకాశీ కళా విశేషాలను కళాకారుడు రాకేశ్‌ను అడిగి తెలుసుకున్న గవర్నర్
- కళాకారుడు రాకేశ్‌ను అభినందించిన గవర్నర్



**చేర్యాల, ఆగస్టు 15 (జనంసాక్షి):** తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన చేర్యాల నకాశీ చిత్రకళను గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా ప్రశంసించారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జానపద కళా సంప్రదాయానికి చెందిన నకాశీ మాస్క్‌లు శనివారం సాయంత్రం లోక్‌భవన్‌లో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ ఎట్ హోమ్ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఎట్ హోమ్ కార్యక్రమం ఏర్పాట్లలో భాగంగా ఏర్పాటు చేసిన నకాశీ మాస్క్‌లను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, గవర్నర్ సతీమణి జానకి శుక్లా ప్రత్యేకంగా పరిశీలించారు. నకాశీ కళలోని కళాత్మకత, ప్రత్యేకతలకు గవర్నర్ ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ నకాశీ కళాకారుడు దనాలకోట రాకేశ్‌ను గవర్నర్ అభినందించారు. నకాశీ కళలోని ప్రత్యేకతలు, మాస్క్‌ల తయారీ విధానం, వాటి వెనుక ఉన్న కళా సంప్రదాయాల గురించి దనాలకోట రాకేశ్ గవర్నర్ దంపతులకు వివరించారు. తన తండ్రి, ప్రముఖ నకాశీ కళాకారుడు దనాలకోట వైకుంఠం నుంచి ఈ కళను నేర్చుకున్నట్లు రాకేశ్ తెలిపారు.

చేర్యాల నకాశీ చిత్రకళకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో తన తండ్రి దనాలకోట వైకుంఠం విశేష కృషి చేశారని రాకేశ్ వివరించారు. 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చేర్యాలకు చెందిన దనాలకోట వైకుంఠం ప్రతిభను, దశాబ్దాలుగా నకాశీ కళను పరిరక్షిస్తున్న తీరును ప్రత్యేకంగా ప్రశంసించారని తెలిపారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ జానపద కళ గొప్పతనాన్ని దేశ ప్రజలకు పరిచయం చేయడంలో 'మన్ కీ బాత్' ద్వారా ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. కాగా, లోక్‌భవన్ దర్బార్ హాల్ లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా బతుకమ్మ, రామాయణం, కృష్ణలీలలు, గ్రామీణ మహిళల జీవన దృశ్యాలు, వినాయక జననం తదితర ఇతివృత్తాలతో రూపొందించిన నకాశీ చిత్రాలు అధికారులు ఏర్పాటు చేశారు. చేర్యాల నకాశీ చిత్రకళ తెలంగాణ జానపద కళా సంపదలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని గవర్నర్ పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ కళలను ప్రోత్సహించడం, కళాకారులను అభినందించడం, ఈ కళా సంపదను భావితరాలకు అందించడం అవసరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, సంయుక్త కార్యదర్శి శశికిరణాచారి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 15(జనం సాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకో వాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభి వృద్ధి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బందిబాధ్యతా యుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు కలెక్టర్ నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, డీఆర్‌ఓ రాజేశ్వరి,డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, ఏవో అనిల్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్, కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**క్యాంపు కార్యాలయం, జెడ్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ...**

అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రియాంక తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఫైర్ స్టేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ

- ప్రజల భద్రతకు ప్రభుత్వ పెద్దపీట
- మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్, ఆగస్టు 15 (జనంసాక్షి):**

మక్తల్ పట్టణంలో రూ.2కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) భవన నిర్మాణ పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శనివారం ఘనంగా భూమిపూజ చేశారు.

?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులతో పాటు అత్యవసర సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నూతన ఫైర్ స్టేషన్ భవన నిర్మాణం పూర్తయితే అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో బాధితులకు వేగవంతమైన రక్షణ, సహాయక చర్యలు అందించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గంలో అగ్నిమాపక సేవలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ డిజైన్‌లో అవసరమైన కొన్ని మార్పులను పరిశీలించి సంబంధిత ఇంజినీర్లకు సూచనలు చేశారు. నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను, అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హన్మంతు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# రైజింగ్-2047 లక్ష్యంతో అగ్రగామిగా తెలంగాణ

- పేట జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత: మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు15(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచస్థాయిలో అగ్రస్థా నంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ముందుకు సాగుతోందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి,మత్స్య, క్రీడలు యువజన సర్వీ సుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు.పేదల సంక్షేమం, సమగ్ర విధానాల రూపకల్పన, ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక సుపరిపాలనకు ఈ విజన్‌లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పా టుచేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయ న ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీ ఆర్వో రాజేశ్వరి, శిక్షణ కలెక్టర్ ఫణి కుమార్ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్క రించారు. జిల్లా పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా పంద్రాగస్టు వేడుకల సందర్భంగా నారాయణ పేట,మక్తల్ గురుకుల, కస్తూర్బా పాఠశా లలకు చెందిన విద్యార్థినులు దేశభక్తి గీతాలకు నృత్యాలు చేశారు. అనంతరం మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్, గ్రీన్ ఎనర్జీ, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇండస్ట్రి యల్, టూరిజం పాలసీ లను ప్రభుత్వం రూపొం దించి అమలు చేస్తోంద న్నారు. ఈ విజన్ భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు.

**మహిళా సాధికారతకు పెద్దపీట...**

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తోంది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే వంటగ్యాస్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలవుతున్నాయి. మహిళా సంఘాల ద్వారా బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, మిల్క్ పార్లర్లు తదితర ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారు.



**రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...**

రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా, రైతు బీమా, పంటల కొనుగోలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. రైతు భరోసా పథకం కింద నారాయణపేట జిల్లాలో వానాకాలం 2026--27కు 1,82,031 మంది రైతులకు రూ.259 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు.

రైతు బీమా పథకం కింద 2025-26లో మరణించిన 618 మంది రైతుల కుటుంబాలకు రూ.30.90 కోట్లు అందించారు. వానాకాలం పంటల కోసం జిల్లాలో 18,251.94 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచారు.

**ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదలకు సొంతింటి కల సాకారం...**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తున్నారు. నారాయణపేట జిల్లాలో 6,526 ఇళ్లు మంజూరు కాగా, 5,803 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైంది. 3,623 ఇళ్లు పూర్తయ్యాయి. ఇప్పటివరకు రూ.130 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.

**మహాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రయోజనం...**

మహాలక్ష్మి పథకం ద్వారా నారాయణపేట, కోస్గి ఆర్టీసీ డిపోల పరిధిలో ఇప్పటివరకు 2.91 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుని సుమారు రూ.110.13 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారు. మహిళా శక్తి పథకం కింద దామరగిద్ద, కోస్గి, మక్తల్, నర్వ రూట్లకు స్వయం సహాయక సంఘాలకు 4 బస్సులు మంజూరు చేశారు.

మిగతా 14లో..

### హవేలీ ఘనపూర్ మండలంలో

# రోడ్లను పరిశీలించిన పద్మాదేవేందర్ రెడ్డి



**హవేలీ ఘనపూర్ మండలం, ఆగస్టు 15 (జనంసాక్షి):** హవేలీ ఘనపూర్ మండలంలోని కొత్తపల్లి, రాజ్‌పేట్, కాప్రాయపల్లి తండా తదితర గ్రామాలకు సంబంధించిన రహదారులను మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రోడ్ల పరిస్థితిని పరిశీలించి, ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. రహదారుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాజ్‌పేట్, కాప్రాయపల్లి ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్న విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువచ్చారు.

ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మతులు, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పద్మాదేవేందర్ రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మెదక్ జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపాలిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మెదక్, ఆగస్టు 15 (జనంసాక్షి):** ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కానుగ రాధిక భూపతి రాజు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. భారత స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారు కలలు కన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర ఎంతో కీలకమని, మెదక్ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయాన్ని జాతీయ జెండాలతో అలంకరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, కౌన్సిలర్లు దొంతి లక్ష్మి హరిత, అఖిల, జుబేర్, రామకృష్ణ సోహెల్ మన్సూర్, నాయకులు భూపతి రాజ్, దీపక్ కుమార్, పబ్బ రాజమణి, శృతి, అరుణ మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది

### అరెస్టులకు భయపడేది లేదు...

## బిజెపి మండల అధ్యక్షుడు కర్ణ ఆదిత్య



**సదాశివపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** అధికార పార్టీ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కర్ణ ఆదిత్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి పర్యటన నేపథ్యంలో సదాశివపేట మండల బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన రోజే బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అమ్మ నిద్ర వస్తున్న తెలిపే హక్కును కూడా ప్రభుత్వం,పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించే తమ నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శమని ఆరోపించారు. ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై బిజెపి పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విట్టల్, పవన్, సాయి, సుభాష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుర్తి కోర్టులో ఘనంగా

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీనియర్ సివిల్ జడ్జి ముదిగొండ రాజు



**కల్వకుర్తి,ఆగస్టు15(జనంసాక్షి):** కల్వకుర్తి కోర్టు ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ముదిగొండ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రతిఒక్కరూ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటేలా ఉత్సాహంగా సాగాయి.

# పాల ఆటో-బైక్ ఢీ.. యువకుడు మృతి



**నాగల్‌గిద్ద, ఆగస్టు 15 (జనంసాక్షి):** నాగల్‌గిద్ద మండలం గూడూరు గ్రామానికి చెందిన సాగర్ ఆంజనేయులు (తండ్రి: మాణిక్, వయసు: 21 సంవత్సరాలు) శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల ప్రకారం.. ఉదయం సుమారు 7 గంటల సమయంలో సాగర్ ఆంజనేయులు ఓ ఉపాధ్యాయురాలిని బైక్‌పై గూడూరు నుంచి నాగల్‌గిద్దకు తీసుకువచ్చి అక్కడ దింపాడు. అనంతరం తిరిగి బైక్‌పై గూడూరుకు బయలుదేరాడు. ఈ క్రమంలో గూడూరు బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న పాల ఆటో, బైక్ ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సాగర్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన విషయం ఉదయం 7:30 గంటలకు నాగల్‌గిద్ద పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న ఏఎస్ఐ రవీందర్ వెంటనే సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పాల ఆటోను గూడూరు గ్రామానికి చెందిన మాలేగావ్ విజయ్ నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. విజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్ఐ రవీందర్ తెలిపారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. యువకుడి మృతితో గూడూరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సంపాదించిన దాంట్లో కొద్దిగా సమాజసేవకు ఉపయోగించాలి...

- స్వార్థం, వ్యామోహాలు ఉండరాదు...
- శ్రీశ్రీ బసవ మహంత స్వామిజి



**జహీరాబాద్, ఆగస్టు 15(జనంసాక్షి):** ప్రతిఒక్కరు తాము సంపాదించిన దాంట్లో కొంత భాగం సమాజ సేవకు,ఆపదలో వున్నవారికి, పేదలకు కేటాయించాలని, స్వార్థం, డబ్బు, పదవులు వంటి వాటిపై వ్యామోహం ఉండరాదని పరమపూజ్య బసవ మాహంత్ స్వామిజి భక్తులకు ఉపదేశించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణ వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో బసవా ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న శరణతత్వ ప్రవచన మహోత్సవాలు రెండవ రోజు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ సందర్భంగా పరమ పూజ శ్రీ మ.ని.ప్ర బసవ మహంత స్వామీజీ భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు. బసవన్న బోధించిన 'కాయకమే కైలాసం.. దాసోహమే ధర్మం' అనే తత్వాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని స్వామీజీ సూచించారు.

నిజాయితీగా పనిచేయడం, సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియోగించడం, కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా చూడటం ద్వారా సమాజంలో మానవతా విలువలు పెంపొందుతాయని వివరించారు. బాహ్య ఆడంబరాల కంటే మంచి నడవడి, సత్యం, ధర్మం, సేవా భావంతో జీవించడమే నిజమైన భక్తి అని పేర్కొన్నారు. శరణుల వచనాలు సమాజానికి అందించిన సందేశాలను వివరించిన స్వామీజీ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించి నడుచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నప్రసాద దాత కళ్యాణ్ షెట్కార్, గున్నెల్లి అప్పారావులను అయన శాలువా, పూల దండలతో సత్కరించారు.కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ షెట్కార్, కార్యదర్శి రేకుల్గి సుభాష్ సమాజ పెద్దలు మడపతి బస్వరాజ్, సంగప్ప, బెండి శేఖర్, బండప్ప, మజ్జిగ కిరణ్ కుమార్ ,భక్తులు, మహిళా భక్తులు, శరణులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామీజీ ప్రవచనాలను ఆలకించారు.

## వర్షాభావంలో ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి



**రామాయంపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):** రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో వ్యవసాయ శాఖ ఏఈఓ సందీప్ కుమార్ రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.

వరి పంటకు అధిక నీరు అవసరమవుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో పంట చివరి దశ వరకు అవసరమైన నీటిని అందించడం కష్టమయ్యే అవకాశం ఉందని ఏఈఓ తెలిపారు. అందువల్ల రైతులు వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని సూచించారు.

కంది, పెసర, మినుము, శనగ వంటి పప్పు పంటలతో పాటు వేరుశనగ, నువ్వులు తదితర నూనె పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితో పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. పప్పు, నూనె పంటల సాగు వల్ల ఆహార భద్రతకు తోడ్పాటు అందడంతో పాటు రైతులకు సాగు ఖర్చులు, నీటి వినియోగం తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు.

ఆయిల్‌పామ్ వంటి దీర్ఘకాలిక పంటల సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని సూచించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే పంటలను ఎంచుకోవడం ద్వారా దీర్ఘకాలంలో రైతులకు మెరుగైన ఆర్థిక వనరులు సమకూరే అవకాశం ఉందన్నారు.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ఎంపిక చేసుకుని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని ఏఈఓ సందీప్ కుమార్ సూచించారు.

# కోల్డ్ స్టోరేజ్‌తో రైతుకు ఉపయోగకరం: మంత్రి వివేక్ వెంకటస్వామి

• ఉపాధి అవకాశాలకు ఊతం

**శివ్వంపేట, ఆగస్ట్ 15(జనంసాక్షి):** ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయడంవల్ల అది రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా మారనుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామ శివారులో సిరి సీడ్ సిఎండి, గుబ్బ కోల్డ్ ఇన్ఫ్రా అధినేత రాకేష్ రెడ్డి ట్రిబుల్ ఆర్ కోల్డ్ స్టోరేజ్, వేర్ హౌస్‌ల శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి శనివారం భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటుగా కేంద్ర ప్రభుత్వం కూడా ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. వాటి ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నదని మంత్రి వివరించారు. ఈ ప్రాంతంలో ఈ కోల్డ్‌స్టోరేజ్ ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతం మీదుగానే సమీప కాలంలో రీజనల్ రింగ్ రోడ్డు వస్తుందని మెదక్ జిల్లా హైదరాబాద్ సమీపంలోనే



ఉందని, ఈ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అవకాశాలు, వనరులు మెండుగా ఉన్నాయన్నారు. అనంతరం సిరీ సిడ్ సిఎండి, గుబ్బ ఇన్ఫ్రా అధినేత రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ కోల్డ్ స్టోరేజ్‌ను 20 కోట్ల పెట్టుబడి ఎంతో చేపడుతున్నామని, దీని యొక్క సామర్థ్యం 7 వేల మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందన్నారు. స్టోరేజ్ యొక్క వ్యాల్యూమ్ 10 లక్షల క్యూబిక్ ఫిట్స్ కాగా 2027 ఫిబ్రవరి నాటికి ఈ కోల్డ్ స్టోరేజ్ ను పూర్తి చేసి, ఈ ప్రాంత రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చి, పంట నష్టాలను తగ్గించి, సీడ్ నిల్వ నాణ్యతను మెరుగుపరచడం జరుగుతుందన్నారు. అయితే దీని నిర్మాణం కోసం హెచ్ఎండిఏ అప్రూవల్ కావాలని రాకేష్ రెడ్డి కోరగా అందుకు మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి స్పందిస్తూ, నేను అలాగే నర్సాపూర్ నియోజకవర్గ



ఇంచార్జ్ రాజిరెడ్డి ఇద్దరం కలిసి అన్నీ విధాలుగా సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్రప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామి రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మమత నర్సింలు, నాయిని సమత వేణుగోపాల్ రెడ్డి, విజయ వెంకట్రాంరెడ్డి, ఉప సర్పంచ్ రవి రావు, నాయకులు ములుగు నాగేశ్వరరావు, కన్నారం దుర్గేష్, సిల్వర్ వీరేశం, జగన్ రెడ్డి, గడ్డం రాజు, నాగేందర్, పంచాయతీ కార్యదర్శి రాజు లతో పాటుగా గ్రామస్తులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండపాక మండల
## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కొండపాక, ఆగస్టు 15 (జనం సాక్షి):** కొండపాక మండల గౌడ సంఘం ఎన్నికల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘాల సభ్యులు గౌడ సంఘాలకు అతీతంగా ఐక్యంగా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



కొండపాక మండల గౌడ సంఘం అధ్యక్షులుగా నాచారం గ్రామానికి చెందిన చింతల సాయిబాబా గౌడ్‌ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పెద్దనకుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గున్నాల వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులుగా సింగాటం రాములు గౌడ్, కొయ్యడ వెంకటేష్ గౌడ్లను, జాయింట్ సెక్రెటరీగా కోల కిష్టయ్య గౌడ్, కోశాధికారిగా గాదగోని రాజు గౌడ్లను, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తాళ్లపల్లి నర్సిములు గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, గడ్డం నారాయణ గౌడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పంజాల శ్రీనివాస్ గౌడ్, నరిగొప్పుల లింగం గౌడ్, అంబటి వెంకటరమణ గౌడ్, చింతల శ్రీనివాస్ గౌడ్, కొడకండ్ల కనకరాజు గౌడ్, సదుపల్లి నర్సిములు గౌడ్, తాళ్లపల్లి రాజు గౌడ్, మేర్గు రాములు గౌడ్, దుద్దెడ ఎల్లాగౌడ్, తరాయి నవీన్ గౌడ్, వడ్లకొండ రాజయ్య గౌడ్‌లను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు, వివిధ గ్రామాల గౌడ సంఘాల సభ్యులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి
## కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



**తూప్రాన్, ఆగస్టు 15(జనంసాక్షి):**
కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డినీ సిద్దిపేట జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజు మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్, విభీషణ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ పాల్గొన్నారు.

ఇటీవల జరిగిన కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు అత్యంత సజావుగా, ఘనంగా నిర్వహించారని నాయకులను మంత్రి గారు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు మెరుగైన రైల్వే సౌకర్యాలు కల్పించినందుకు మంత్రి గారికి జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచితంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ: సర్పంచ్ నర్సింగ్ రావు దేశ్పాండే

**టేక్మాల్, ఆగస్టు 15(జనంసాక్షి):**
విద్యార్థులు విద్యారంగంలో రాణించినప్పుడే సమాజ వికాసంతో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందని అల్లాదుర్గం సీఐ రేణుక అన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో చదువుకుని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. టేక్మాల్ మండల పరిధిలోని దాదాయిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ నర్సింహారావు దేశ్ పాండే ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన విద్యార్థులకు ఉచితంగా సాధారణ సైకిళ్లతో పాటు ఎలక్ట్రికల్ సైకిళ్ల (30)ను పంపిణీ చేశారు.అలాగే ప్రాథమిక పాఠశాలకు రూ.2.5 లక్షల విలువైన క్రీడా సామాగ్రి, అంగన్‌వాడి కేంద్రానికి ఫ్రిజ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రేణుక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడే విద్యార్థులను గుర్తించి, సొంత ఖర్చులతో సైకిళ్లు అందజేయడం ఎంతో అభినందనీయమన్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు ఎంతో సమయాన్ని ఆదా చేస్తాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. సర్పంచ్ నర్సింహారావు దేశ్ పాండే మాట్లాడుతూ.. గ్రామంలోని ఏ ఒక్క విద్యార్థి కూడా పాఠశాల దూరమనే కారణంతో చదువుకు దూరం



కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.భావి భారత పౌరులైన విద్యార్థులకు తమ వంతు సహాయం అందించడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. గ్రామంలో విద్యార్థుల చదువు కోసం సర్పంచ్ చేసిన ఈ గొప్ప సేవను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యానారాయణ, పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి, టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్, తదితరులు ఉన్నారు.




## చిన్న శంకరంపేట తహసిల్దార్‌కు ఉత్తమ అవార్డు

**చిన్న శంకరంపేట, ఆగస్టు 15 (జనంసాక్షి):**
మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. తహసిల్దార్ మాలతికి ఉత్తమ్ తహసిల్దార్ అవార్డు లభించింది. ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ చేతుల మీదుగా ఆమె ఉత్తమ అవార్డు అందుకున్నారు.

## స్వచ్ఛందమే
## పండులతో రైతులకు అధిక లాభాలు

• వ్యవసాయ అధికారి నాగం కృష్ణ



**పెద్ద శంకరంపేట, ఆగస్టు 15(జనంసాక్షి):**పెద్ద శంకరంపేట మండలంలోని వెంకటాపూర్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంటలపై ఎల్నీనో ప్రభావం మరియు ప్రస్తుత పండిస్తున్న పంటలు ప్రత్యామ్నాయ పంటలు ఆరుతడి పంటలు కూరగాయల పంటలు ఆయిల్‌ఫామ్ తదితర పంటలపై అవగాహన రైతులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అయినటువంటి కూరగాయలు ఆముదము నూనె గింజలు వంటి పంటలు ప్రస్తుతం పండించుకున్నచో నీటి ఆదాతో పాటు అధిక లాభాలు కూడా పొందవచ్చు అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొందరు రైతులు కూరగాయలు వేయడానికి ముందుకు వచ్చారు. అలాగే ఆయిల్ పామ్ యొక్క ప్రాముఖ్యత ఆయిల్ పామ్ పంట వేసే విధానము దీర్ఘకాలిక ఆదాయము ఎలా పొందవచ్చు అనే దానిపై అయితే అవగాహన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణమ్మ సాయిలు గారు, రైతులు, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ పిసినా అధికారులు అఖిల్ వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా
## బైక్ రైడింగ్ ఆకతాయిలకు వార్నింగ్

• ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 15(జనంసాక్షి);**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రోడ్లపై యువకులు చేసే విన్యాసాలు, ట్రిపుల్ డ్రైవింగ్, మరియు ప్రమాదకర బైక్ రైడింగ్‌లు చేస్తున్న ఆకతాయిలకు ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు తీవ్ర హెచ్చరికలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేసి, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ సిఐ కార్యాలయంలో యువకులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై.రోడ్లపై ప్రమాదకర స్టంట్లు, రేసింగ్‌లు బైక్ రైడింగ్, వేగంగా వెళ్లే వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. ఇలాంటి మరి ఒకసారి చేస్తే కఠిన చర్యలతో పాటు జైలు పంపడం కూడా జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై తెలియజేశారు.

# రేషన్ కార్డులపై మోదీ ఫొటో పెట్టాల్సిందే

- మోదీ ఫొటో వేశాకే రేషన్ కార్డులు పంపిణీ చేయాలి
- లేదంటే ప్రజా ఉద్యమం చేపడతాం: బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్



**బెజ్జంకి,ఆగస్టు 15,(జనంసాక్షి):** రేషన్‌కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటోను ముద్రించిన తర్వాతే వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయాలని బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్ డిమాండ్ చేశారు. మోదీ ఫొటో లేకుండా రేపటి నుంచి చేపట్టనున్న రేషన్ కార్డుల పంపిణీని వెంటనే నిలిపివేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కోట్లాది మంది పేదలకు ఉచితంగా బియ్యం అందిస్తూ అండగా నిలుస్తోందని ప్రశాంత్ పేర్కొన్నారు.కేంద్రం అందిస్తున్న ఐదు కిలోల బియ్యం ద్వారా పేద కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అందించే కిలో బియ్యానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరుల ఫొటోలు రేషన్ కార్డులపై ముద్రించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఐదు కిలోల బియ్యానికి సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటోను రేషన్ కార్డులపై పెట్టడం సముచితమని ఆయన అన్నారు. కేంద్రం అందిస్తున్న పథకాలకు కూడా ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని అన్నారు.మోదీ ఫొటో లేకుండా రేషన్ కార్డులు పంపిణీ చేస్తే ఊరుకునేది లేదు.వెంటనే పంపిణీని నిలిపివేసి,ప్రధాని ఫొటో ముద్రించిన తర్వాతే కార్డులు ఇవ్వాలి.ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమం చేపడతాం అని దొడ్ల ప్రశాంత్ హెచ్చరించారు.

# వాణిజ్య సముదాయాల ముందు డస్ట్‌బిన్ల ఏర్పాటు

- చైర్‌పర్సన్ వాకిటి మానస
- నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరిక




**మక్తల్, ఆగస్టు 15 (జనంసాక్షి):** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య సముదాయాల (షాపింగ్ కాంప్లెక్స్‌ల) ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు డస్ట్‌బిన్లను ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హనుమంతు, కమిషనర్ రాజయ్య ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వ్యాపారస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను రోడ్లపై లేదా దుకాణాల ముందు వేయరాదని స్పష్టం చేశారు. చెత్తను కేవలం డస్ట్‌బిన్లలోనే వేయాలని, మున్సిపల్ చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు అందులో వేసి పంపించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీగా జరిమానా (అపరాధ రుసుము) విధించడంతో పాటు ట్రేడింగ్ లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని, 'స్వచ్ఛ మక్తల్' సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోళ్ల సంధ్య వెంకటేష్, మహేష్ కుమార్, వెంకటేష్, పీకే నరసింహా, శ్రీవిద్య నీలా గౌడ్, జుట్ల అనిత, రహీం పటేల్, కో-ఆప్షన్ సభ్యులు నాగమణి, అసముద్దీన్ ఒల్లా, కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి, గోవిందరావు, నీలా గౌడ్, డాక్టర్ శంకర్, మంజూర్ ఇల్లాహి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి



**పుల్కల్, ఆగస్టు15(జనంసాక్షి):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రతి సోమవారం మండల కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నా మని మండల స్పెషల్ ఆఫీసర్ బాలరాజ్, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో లక్ష్మి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో అధికారులకు అందజేయవచ్చు. ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకనుంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గమనించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సమయాన్ని వృథా చేసుకోకుండా ఇకనుంచి ప్రజలు ఫిర్యాదులను మండల కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. భూ సమస్యలు, పింఛన్లు, రేషన్, ఇళ్ల మంజూరు, విద్యుత్, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, ప్రభుత్వ పథకాలు తదితర ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారులకు వివరించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**వనపర్తి బ్యూరో, ఆగస్టు15 (జనంసాక్షి):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాల్లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కంచె రవి నేతృత్వంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఆటో, రిక్షా కార్మికులు, విద్యార్థులు, కార్మికులు, ఆర్టీసీ ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, మహిళలు, యువతతో పాటు వివిధ వర్గాల ప్రజలను భాగస్వాములను చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మాజీ రాష్ట్ర నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుడ్డన్న, మెంటంపల్లి పురుషోత్తం, శ్రీశైలం, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు కల్పన, సీనియర్ నాయకులు బందారు కుమారస్వామి, భాషెట్టి శ్రీనివాసులు, అలివేల, సుమిత్రమ్మ, బాలనగర్ సూరి, కాటమొని కృష్ణ గౌడ్, విజయ్ సాగర్, గజరాజుల తిరుమలేష్, నక్క మహేష్, కొమ్ము శ్రీనివాసులు, కవిత, అరవింద్, ఖలీల్, కాశన్న, దాసరాల ప్రవీణ్, వెంకటేష్ నాయుడు, రాగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సర్పంచుల కమిటీ పనిచేయాలి

- నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘన సన్మానం



**గోపాల్‌పేట, ఆగస్ట్ 15(జనంసాక్షి):** నూతనంగా ఎన్నికైన సర్పంచుల కమిటీ సభ్యులను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం వనపర్తి నంది హిల్స్‌లోని తన నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. నూతనంగా ఏర్పడిన సర్పంచుల కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.. గ్రామాల సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా సర్పంచులు ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కృషిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, నూతన కమిటీ సభ్యులంతా సమష్టిగా పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

**నూతన సర్పంచుల కమిటీ:** అధ్యక్షుడిగా తాడిపర్తి సర్పంచ్ పేరి లోకారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కర్ణామాయకుంట తండా సర్పంచ్ బాలు నాయక్, ప్రధాన కార్యదర్శిగా పొలికెపహాడ్ సర్పంచ్ ఎన్. బంగారయ్య, కోశాధికారిగా తిరుమలాపురం సర్పంచ్ కావలి జ్యోతి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఏదుల సర్పంచ్ పెద్దిరెడ్డి సునీత, మున్ననూరు సర్పంచ్ వంగూరి మమత, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ జి. బంగారయ్య, లక్ష్మి తండా సర్పంచ్ మూడవత్ బీక్య నాయక్ ఉన్నారు. నూతన కమిటీ సభ్యులంతా గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 15(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శనివారం ఉదయం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతులు తదితర రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందిస్తూ పారదర్శకంగా, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలు, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వందేమాతరం గీతాలు ఆలపించిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారికి నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి పేర్లను అడిగి తెలుసుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవసహాయం, డీఆర్వో పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో
# బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు



**గుమ్మడిదల, ఆగస్టు 15 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో గుమ్మడిదలలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి (సీజీఆర్), మున్సిపల్ చైర్మన్ కుమార్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా సీజీఆర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రశ్నించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచివేయలేరని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**రేగోడు,ఆగస్టు15(జనంసాక్షి):** మండల కేంద్రమైన రేగోడు గ్రామానికి చెందిన పుత్ర సుభాష్ గౌడ్ 'మెట్రో ఈవినింగ్స్' దినపత్రిక జర్నలిస్టు సుభాష్ గౌడ్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని శనివారం అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి కష్ట సుఖాల్లో భాగస్వామిగా ఉంటానని తెలిపారు. కార్యకర్తల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగభూషణం, రేగోడు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సుంకె రమేష్, రేగోడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాచోటి సుభాష్, చౌదర్పల్లి సర్పంచ్ సురేందర్, మాజీ సర్పంచులు నరసింహులు, భూమి రెడ్డి, రవీందర్, మాజీ ఎంపీటీసీ నరసింహులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ మొయిజుద్దీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ ఎస్ఐ, ఎఎస్ఐలకు ప్రశంసా

- పత్రాలు అందించిన మంత్రి శ్రీహరి

**కృష్ణ, ఆగస్టు 15 (జనం సాక్షి):** కృష్ణ మండల ఎస్సై కృష్ణ ఎస్సై ఎస్ ఎమ్ నవీద్, ఎ ఎస్ ఐ సురేందర్ బాబు కు ఉత్తమ సేవా పురస్కారం ప్రశంసా పత్రాలను శనివారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ ప్రియాంక,ఎస్పీ వినీత్ చేతుల మీదుగా అందుకున్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారు ప్రశంసా పత్రాలను అందుకున్నారు..విధినిర్వహణలో నిబద్దత కల్గిన పోలీస్ ఆఫీసరులుగా గుర్తింపు పొందిన కృష్ణా ఎస్సై నవీద్, ఎఎస్ఐ గా సురేందర్ బాబును మంత్రి, కలెక్టర్,ఎస్పీ, మరియు మండలంంలో , ప్రజలు, నాయకలు, అభినందించారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి

- ప్రధానోపాధ్యాయులు జీ. నరహరి
- ప్రతిభావంతులకు ప్రోత్సాహక బహుమతులు



**తెలకపల్లి, ఆగస్టు 15, (జనంసాక్షి):** విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు జి నరహరి అన్నారు. శనివారం మండల పరిధిలోనిఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో 2025 సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, 2006-07 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి నగదు మరియు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని, చదువుపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి. నరహరి, గ్రామ సర్పంచ్ ఆనంద్, ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, యువజన నాయకులు గ్రామం పెద్దలు 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో అమానుషం.. మైనర్ బాలికపై అర్చకుడి అఘాయిత్యం



**రామచంద్రాపురం,అగస్టు 15(జనంసాక్షి):** దైవ సన్నిధిలో మైనర్ బాలికపై అర్చకుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. భక్తులు పవిత్రంగా భావించే ఆలయంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం.. రామచంద్రాపురం ప్రాంతంలోని ఓ ఆలయంలో సాయన్న అనే వృద్ధుడు అర్చకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఆలయానికి వచ్చిన మైనర్ బాలికను ఎవరూ గమనించని సమయంలో లోపలికి తీసుకెళ్లి, బయట నుంచి తాళం వేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**రోదనలు విని..**

ఆలయం లోపలి నుంచి బాలిక రోదనలు వినిపించడంతో స్థానికులకు అనుమానం వచ్చింది. వెంటనే వారు ఆలయం వద్దకు చేరుకుని పరిశీలించగా విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని సాయన్నను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**పోక్సో కేసు నమోదు...**

బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయంలో జరిగిన ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మెదక్ టౌన్, ఆగష్టు 15(జనంసాక్షి):** మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ నాయకులు, కార్యకర్తలు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ రథసారథి వాల్దాస్ మల్లేష్, ఎమ్మెల్యే అభ్యర్థి పంజా విజయ్ కుమార్, కౌన్సిలర్ పబ్బ రాజమణి లక్ష్మణ్, కౌన్సిలర్ అఖిల భరత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, సంఘసాని సురేష్, ఓబీసీ మోర్చా నాయకులు జనార్ధన్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కాశీనాథ్, మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకోజు రాజు, సీనియర్ నాయకులు లోకేష్, మధు తదితర సీనియర్ నాయకులు, మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనసూయ వ్యాఖ్యలపై మహిళా మోర్చా నిరసన



**వనపర్తి బ్యూరో, ఆగస్టు15(జనంసాక్షి):** జై శ్రీరామ్ నినాదంపై సినీ నటి అనసూయ భరద్వాజ్ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై వనపర్తి జిల్లా బీజేపీ మహిళా మోర్చా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మత విశ్వాసాలు, భక్తుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదని వారు పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కాసం ఫ్యాషన్ షాపు ఎదుట ఏర్పాటు చేసిన అనసూయ భరద్వాజ్ చిత్రాలతో కూడిన ప్రచార ఫ్లెక్సీలను మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు తొలగించి అనంతరం దహనం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో పలికే జై శ్రీరామ్ నినాదంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి విశ్వాసాలను అవమానించడమేనని అన్నారు. ప్రజలను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్న సినీ ప్రముఖులు మతం, విశ్వాసాలు, సంప్రదాయాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని సూచించారు.

అనసూయ భరద్వాజ్ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై ఆమె స్పష్టమైన వివరణ ఇవ్వాలని, భక్తుల మనోభావాలను గౌరవించాలని మహిళా మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. భిన్న మతాలు, విశ్వాసాల ప్రజలు కలిసి జీవించే దేశంలో పరస్పర గౌరవమే సామాజిక సామరస్యానికి పునాది అని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దుప్పల్లి నిర్మల నారాయణ, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేల, జిల్లా కార్యదర్శి సరోజ, జిల్లా నాయకురాలు సుగురు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

- జడ్చర్లలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**జడ్చర్ల, ఆగస్టు 15 (జనంసాక్షి):** దేశ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో శనివారం స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ నర్సింగ్ రావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ మంజులా దేవి జాతీయ జెండాను ఆవిష్కరించగా, పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి దిశగా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జడ్చర్లను అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని హెచ్చరించారు. ముఖ్యంగా పేద ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు. వినతులను పరిశీలించి రూపాయి ఖర్చు లేకుండా న్యాయబద్ధంగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో జడ్చర్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

## విధి నిర్వహణలో ప్రతిభ.. వార్డ్ ఆఫీసర్‌కు ప్రశంస పత్రం

- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, కార్మిక శాఖమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత



**రామాయంపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** రామాయంపేట మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కాట్రియాల్ గ్రామానికి చెందిన మద్ది శరత్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మెదక్ కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్సిపల్ వార్డు ఆఫీసర్ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వార్డు పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారిశుద్ధ్యం, మున్సిపల్ సేవలు, ప్రజా సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేసే ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించి అవార్డులు, రివార్డులతో ప్రోత్సహిస్తుందని తెలిపారు. శరత్‌కుమార్‌కు అవార్డు లభించడంపై సహచర ఉద్యోగులు, కాట్రియాల్ గ్రామస్థులు,సహచర మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే
## చిట్టెం నర్సిరెడ్డి సేవలను కొనియాడిన ఎంపీ.అరుణ



**నారాయణపేట జిల్లా బ్యూరో,ఆగస్టు 25(జనంసాక్షి):** దివంగత మక్తల్ మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పాలమూరు ఎంపీ డి కె అరుణ ఘన నివాళులు అర్పించారు.చిట్టెం నర్సిరెడ్డి స్మృతివనం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రజా నాయకుడు చిట్టెం నర్సిరెడ్డి నారాయణ పేట జిల్లాకు ఎనలేని సేవ చేశారని, ప్రజాజీవితంలోనే ప్రాణాలు కోల్పోయిన నాయకుడని ఎంపీ డీకే అరుణ స్మరించుకున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల సంక్షే మం,అభివృద్ధి కోసం, ప్రజా శ్రేయస్సు కోసం అహర్ని శలు,తుది శ్వాస వరకు కృషి చేసిన నాయకుడు తన తండ్రి చిట్టెం నర్సిరెడ్డి ని నక్సలైట్ల కాల్పులలో కోల్పోవడం తమ కుటుం బానికి, నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అన్నారు.చిట్టెం నర్సిరెడ్డి ఆశయ సాధనలోనే నిరంతరం ముందుకు సాగుతానని ఎంపీ డీకే అరుణ అన్నారు.చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకునేందుకు భారీగా అభిమానులు,కార్యకర్తలు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రతిభకు ప్రశంస

- కల్వకుర్తి క్రైమ్ కానిస్టేబుల్ చిరంజీవికి ప్రశంసా పత్రం



**కల్వకుర్తి, ఆగస్టు 15(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు చెందిన క్రైమ్ కానిస్టేబుల్ చిరంజీవికి ప్రశంసా పత్రం అందజేశారు. ఉద్యోగ నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకు ఆయనను అధికారులు అభినందించారు.రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ చేతుల మీదుగా చిరంజీవి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ పోలీస్ శాఖకు సేవలందించినందుకు ఆయనకు ఈ గుర్తింపు లభించింది. ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల చిరంజీవి సంతోషం వ్యక్తం చేశారు.తనకు అప్పగించిన విధులను మరింత బాధ్యతగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తోటి పోలీస్ సిబ్బంది ఆయనను అభినందించారు.

## ఉత్తమ మండల
## విద్యాధికారిగా పార్వతి సత్యనారాయణ

- మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఎంఈఓ



**తూప్రాన్, ఆగస్టు 15(జనంసాక్షి):** ఉత్తమ మండల విద్యాధికారిగా పార్వతి సత్యనారాయణకు మంత్రి వినోద్ కుమార్ చెట్ల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. మండలంలో ఉత్తమ సేవలందించినందుకు అవార్డురావడం గర్వకారణం అని అన్నారు.

## తాసిల్దార్‌కు ఉత్తమ సేవ పురస్కారం



**అయిజ, ఆగష్టు 15(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన 80వ స్వాతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా అయిజ మండల తాసిల్దార్ జ్యోతి విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

## ఉత్తమ తహసిల్దార్
## అవార్డు అందుకున్న కార్తీక్‌కుమార్



**వెల్దండ, ఆగస్టు 15(జనంసాక్షి):** నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండల తహసిల్దార్ బీశ్వ కార్తీక్ కుమార్ శనివారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ల చేతుల మీదుగా ఉత్తమ తాహసీల్దార్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు తహసీల్దార్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## సీఎం చేతుల మీదుగా
## ఆహార భద్రత కార్డును అందుకున్న లబ్ధిదారు

**న్యాల్‌కల్, ఆగస్టు 15(జనంసాక్షి):** న్యాల్‌కల్ మండలం, ముంగి గ్రామానికి చెందిన ఆకాంక్ష సాలె (పద్మశాలి) జాతీయ ఆహార భద్రత (రేషన్) కార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకుల చేతుల మీదుగా రేషన్ కార్డును అందుకున్నారు. సీఎం, మంత్రుల చేతుల మీదుగా రేషన్ కార్డును స్వీకరించడం పట్ల లబ్ధిదారు ఆకాంక్ష, ముంగి గ్రామ సర్పంచ్ అరుణ రెడ్డి, పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉత్తమ వివోఏగా పిడిశెట్టి దేవిక

- కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం



**నంగునూర్, ఆగస్టు 15(జనంసాక్షి):** 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో అందించిన ప్రతిభా పురస్కారాల్లో నంగునూరు మండలం అక్కనపల్లి గ్రామానికి చెందిన ఐకేపీ వివో ఏ దేవికకు ప్రతిభా అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవిక మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇక ముందు ప్రతి కార్యక్రమంలో అక్కెనపల్లి గ్రామాన్ని ముందు వరుసలు ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## సాంస్కృతిక కళావేదికను
## నిర్మించిన పూర్వ విద్యార్థులు




**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 15(జనంసాక్షి);** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల పరిధిలో రామాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 2005-06 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు సాంస్కృతిక కళావేదికను నిర్మించి శనివారము ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సుధాకర్, మదన్ శేఖర్, పరుశురాం, ఉరుకుందు, గార్లపాటి శశిధర్ రెడ్డి, తిమ్మాజి పల్లె రాముడు, మహేష్ బాబు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్, గ్రామ ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు 50 వేలు
## విరాళం అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ

మల్దకల్ ఆగస్టు 15 (జనంసాక్షి)మండల కేంద్రంలోని80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం మద్దెలబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ పెద్ద ఈరన్న పాఠశాల అభివృద్ధి కోసం 50 వేల రూపాయలను చెక్కు రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా పెద్ద ఈరన్నకి పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు,సర్పంచ్ తిమ్మప్ప, ఉపసర్పంచ్,వార్డు మెంబర్లు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు యువకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

- డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, సామాజిక న్యాయాన్ని కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు తైలం శంకర్



ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు, పగడాల శ్రీనివాస్, కోళ్ల వెంకటేష్, చీర్ల జనార్ధన్, ధనలక్ష్మి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మ త్రివర్ణ శోభితం



**పాపన్నపేట, ఆగస్టు 15 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఏడుపాయల వనదుర్గమ్మను త్రివర్ణ శోభితంగా అలంకరించారు. వేకువ జామున అర్చకులు మాతకు విశేష పూజలు నిర్వహించారు.ద

# ఇటిక్యాలలో తిరగబడిన జాతీయ జెండా



**ఇటిక్యాల,ఆగస్టు 15 (జనంసాక్షి):** ఇటిక్యాల మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణలో స్వల్ప పొరపాటుతో జాతీయ జెండా తిరగబడింది. జాతీయ జెండా ఆవిష్కరణలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, సరిగ్గా చూసుకోక పోవడంతో యధావిధిగా అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం గమనించిన అధికారులు జాతీయ జెండాను సరిచేశారు. మరోసారి ఇలా జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కవాతులో క్రమశిక్షణ.. క్రీడల్లో ప్రతిభ.. దేశభక్తిలో స్ఫూర్తి!

**గోపాలపేట ఆగస్టు :15(జనంసాక్షి):** గోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్)లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పాఠశాల ప్రాంగణం జాతీయ జెండా రంగులతో, అలంకరణలతో శోభాయమానంగా మారింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ, స్కౌట్ బృందాలు క్రమశిక్షణతో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించగా, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావం ఉప్పొంగింది.

అనంతరం ఎన్‌సీసీ, స్కౌట్ విద్యార్థులు నిర్వహించిన కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీనియర్ కోచ్ ఎన్‌సీసీ లీడర్ సందీప్ ఆధ్వర్యంలో సమన్వయంతో, క్రమశిక్షణతో చేసిన మార్చ్ పాస్ట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. వివిధ విన్యాసాలు, శారీరక విన్యాస ప్రదర్శనలు విద్యార్థుల శిక్షణ స్థాయిని ప్రతిబింబించాయి. దేశభక్తి గీతాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం పాఠశాల వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చింది.

విద్యార్థులు దేశభక్తి కార్యక్రమాలతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుతూ పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకువస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జిల్లెల్ల సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌సీసీ, స్కౌట్స్‌తో పాటు క్రీడలకు పాఠశాలలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా శారీరక దృఢత్వం, సామాజిక సేవాభావం, నాయకత్వ నైపుణ్యాల్లోనూ ముందుండాలని సూచించారు. గ్రామం, జిల్లా, రాష్ట్రస్థాయిలో పాఠశాల పేరు నిలబెట్టేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో




సైన్యం, క్రీడలు, పరిపాలన వంటి రంగాల్లో విద్యార్థులు రాణించి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎన్‌సీసీ, స్కౌట్ కవాతు, క్రీడా ప్రతిభ, దేశభక్తి గీతాల ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది.

# పేట బికొడంగల్ ఎత్తిపోతల అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

- **టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**



**నారాయణపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రభుత్వ భూముల్లో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా పేరపల్ల ప్రాంతంలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన వ్యవహారం ఇప్పుడు ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. అధికారుల సమాచారం ప్రకారం దాదాపు 100 ఎకరాల ప్రభుత్వ భూమి అసైన్మెంట్ అయినట్లు, కొన్ని భూములకు రికార్డు ల్లో ఒకరి పేరు ఉండగా, వాస్తవంగా మరొకరు సాగులో లేదా కబ్జాలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు.

**అసలు ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి...**

ఒక భూమికి రికార్డుల్లో ఒకరి పేరు ఉండి, వాస్తవంగా మరొకరు సాగులో ఉన్నట్లయితే, ప్రాజెక్ట్ కోసం భూమిని సేకరించినప్పుడు పరిహారం ఎవరికి చెల్లిస్తారు అని ప్రశ్నించారు.ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రజల ముందు ఉంచాలనీ,భూసేకరణ చట్టం ప్రకారం భూమిపై హక్కులు, ఆసక్తులు, క్లెయిమ్‌లు ఉన్న వ్యక్తులను గుర్తించి, వారి వాదనలు పరిశీలించిన తరువాత పరిహారం విషయంలో నిర్ణయం తీసుకునే ప్రక్రియ ఉందన్నారు. ఎవరి పేరున రికార్డు ఉంది, ఎవరు వాస్తవంగా భూమిని సాగు చేస్తున్నారు, అసైన్మెంట్ ఎప్పుడు జరిగింది, ఏ అధికారి ఆమోదించారు, ఆ సమయంలో ఏ నిబంధనలు అమల్లో ఉన్నాయి అనే అంశాలన్నింటినీ అధికారులు పరిశీలించాలన్నారు. పాత రికార్డులను పక్కన పెట్టి మళ్లీ అసైన్మెంట్ చేయడం సమస్యకు పరిష్కారం కాదనీ, అలా చేస్తే భవిష్యత్తులో మరిన్ని వివాదాలు, అవినీతికి అవకాశాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.ౖ౦తులను కూర్చోబెట్టి పరిష్కారం చూపాలనీ,భూములు కోల్పోతున్న రైతుల విషయంలో ప్రభు త్వం రాజకీయ ఒత్తిళ్లకు లేదా వ్యక్తిగత ప్రయోజ నాలకు తావులేకుండా వ్యవహరించాలన్నారు. ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన పాత రికార్డులు, అసైన్మెంట్ పత్రాలు, ప్రస్తుత పట్టా వివరాలు, వాస్తవ సాగుదారుల వివరాలను పరిశీలించి, సంబంధిత రైతులందరినీ కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించాలనీ డిమాండ్ చేశారు..నిజమైన హక్కుదా రులకు, చట్టబద్ధమైన క్లెయిమ్ ఉన్న రైతులకు న్యాయం జరిగే విధంగా పరిహారం అందించాలనీ,రాజకీయ కుటుంబాల పరస్పర ఫిర్యాదులపై ప్రజలకు అనేక ప్రశ్నలు ప్రాజెక్ట్ భూముల వ్యవహా రంపై రాజకీయ నాయకు లు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం ప్రజల్లో అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందన్నారు. అధికారంలో ఉన్నవారు సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత తీసుకోవాలనీ,ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు వేర్వేరు రాజకీయ పార్టీల్లో ఉండి, ఒకరు మరొకరిపై ఆరోపణలు చేయడం ద్వారా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు.ప్రజలు అమాయకులు కాదు, రాజకీయ నాయకుల మాటల కంటే వారి చర్యల ను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

అవినీతి జరిగిందని ఆరోపణలు ఉంటే ఆధారాలతో విచారణ కోరాలన్నారు. అవినీతి జరగలేదంటే ప్రభుత్వం పూర్తి రికార్డులను ప్రజల ముందు ఉంచి అనుమానాలను నివృత్తి చేయాలనీ కోరారు.అధికారులు రైతులకు న్యాయం చేయాలని ఎత్తిపోతల పథకాన్ని కొనసాగించాలని కోరారు.

# మంచాలకట్ట గ్రామంలో అశోక్ విద్యుత్ షాక్‌తో మృతి



**పెంట్లవెల్లి, ఆగస్టు 15(జనంసాక్షి):** వ్యవసాయ పొలం దగ్గర పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎల్లేని సుధాకర్ రావు గారు అశోక్ ఇంటికి చేరుకుని అతని మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.

# ప్రతిభకు ప్రోత్సాహమే విద్యార్థుల భవిష్యత్తుకు బాట



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నాగర్‌కర్నూల్ క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లో మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి నగదు పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..** విద్యార్థుల విజయానికి వారి కృషితో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఎంతో కీలకమని అన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందిస్తూ, వారు ఇదే పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

# వర్షాల కోసం మహబూబ్‌నగర్‌లో చిన్నారుల నృత్యార్చన


- **సకాలంలో వర్షాలు కురవాలని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బాలికల ప్రదక్షిణలు**
- **రైతుల కష్టాలు తీరాలని వైష్ణవి ఆర్ట్స్ ఆధ్వర్యంలో నృత్య ప్రార్థన**
- **వర్షాభావం తీరాలని మహబూబ్‌నగర్‌లో వినూత్న నృత్యార్చన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్ట్ 15(జనంసాక్షి):** సకాలంలో వర్షాలు పడక ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ శనివారం జిల్లా కేంద్రంలో వినూత్న కార్యక్రమం జరిగింది.

వైష్ణవి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక కాటన్ మిల్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చిన్నారులు భక్తిశ్రద్ధలతో నృత్య ప్రదర్శన చేశారు. సాంప్రదాయ దుస్తుల్లో ఉన్న బాలికలు నృత్యం చేస్తూ స్వామివారి ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేశారు.

నాట్య రూపంలో దేవుడిని ప్రార్థిస్తూ వర్షాలు సమృద్ధిగా కురిసి, జలాశయాలు నిండాలని చిన్నారులు చేసిన ప్రార్థనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల అన్నదాతలు పడుతున్న కష్టాలు తీరాలనే సంకల్పంతోనే ఈ ప్రత్యేక నృత్యార్చన చేపట్టినట్లు అకాడమీ నిర్వాహకురాలు విజయలక్ష్మి తెలిపారు.

నిష్కల్మషమైన చిన్నారుల ప్రార్థనను ఆలకించి స్వామివారు కరుణించి, సకాలంలో మంచి వర్షాలు కురిపించాలని, రైతుల ఇండ్లు పచ్చగా ఉండాలనే ఆకాంక్షతో ఈ ప్రదర్శన చేశామని ఆమె



వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పోలీసులకు సేవా పతకాలు అందించిన మంత్రి



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 15(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులు, సేవా పతకాలు ప్రకటించగా, నారాయణపేట జిల్లాకు చెందిన 14 మంది పోలీసులకు పతకాలు లభించాయి. వీరిలో ఒకరికి ఉత్తమ సేవా పతకం, 13 మందికి సేవా పతకాలు వరించాయి. వాటిని శనివారం జిల్లా కలెక్టర్ ప్రియాంక,ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అందజేసి అభినందించారు. ఉత్తమ సేవా పతకం హెడ్ కానిస్టేబుల్ నర్సిరెడ్డికి దక్కింది. సేవా పతకాలుసీఐ సైదులు – కోస్గి ఏ. సురేందర్ బాబు – ఏఎస్ఐ, కృష్ణ పోలీస్ స్టేషన్,ఎం. సాయిబాబా – ఏఎస్ఐ, ఉట్కూర్ పోలీస్ స్టేషన్,ఎం.ఏ. సమ్మద్ – ధన్వాడ పోలీస్ స్టేషన్, రిటైర్డ్, ముస్తాక్ అలీఎం.డి. గఫర్–ఏఎస్ఐ, బాధ్య నాయక్ – ఏఆర్ఎస్ఐ, ఈకే. బాలరాజు – హెడ్ కానిస్టేబుల్, ట్రాఫిక్, వాసు రామ్ –ఏఎస్ఐ, మురళీధర్ – హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్లు – హెడ్ కానిస్టేబుల్ ,లయక్ అహ్మద్– హెడ్ కానిస్టేబుల్, సాయిలు–హెడ్ కానిస్టేబుల్ పొందారు. అదే విధంగా, జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన 63 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ చేతుల మీదుగా వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సేవా పతకాలు, ప్రశంసా పత్రాలు పొందిన పోలీసు అధికా రులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తూ భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు.

# కలం ఒక ఆయుధం... ప్రజల కోసం పోరాటమే లక్ష్యం!



**గోపాలపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** 38 ఏళ్ల జర్నలిస్టు ప్రస్థానంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం, ప్రభుత్వ భూములు, పాఠశాల మైదానాలు, దేవస్థాన స్థలాల పరిరక్షణలో ప్రత్యేక ముద్ర 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు జయచంద్రుడు ఊరి కోసం ప్రాణాలకైనా తెగించి, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటూ, 38 ఏళ్లుగా రిపోర్టర్‌గా పనిచేస్తూ ప్రజల సమస్యలను తన కలంతో వెలుగులోకి తీసుకువచ్చి, పరిష్కారం లభించే వరకు పోరాడిన మీ ప్రయాణం మాకు ఎప్పటికీ గర్వకారణం.

ప్రభుత్వ భూములు, పాఠశాల మైదానాలు, దేవస్థాన స్థలాల పరిరక్షణ కోసం సంవత్సరాలుగా మీరు చేస్తున్న పోరాటం మీ ప్రజా సేవకు నిదర్శనం. ఆక్రమణలు, అన్యాయాలు కనిపించినప్పుడు ప్రశ్నిస్తూ, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వార్తల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపించేందుకు నిరంతరం కృషి చేశారు.

మీ కలం ఎన్నో సమస్యలను వెలుగులోకి తెచ్చింది... మీ వార్తలు ఎన్నో అభివృద్ధి పనులకు బాటలు వేశాయి... మీ పోరాటం ఎంతోమందికి న్యాయం చేసింది. ఈనాడు రిపోర్టర్‌గా నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తూ ఎన్నో అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చినా వాటిని వదులుకుని కుటుంబం, పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. దాదాపు 50 మందికి ఉపాధి కల్పించి, వారి కుటుంబాలకు అండగా నిలిచారు. ఊరి కోసం పోరాటం... ప్రజల కోసం కలం... కుటుంబం కోసం త్యాగం... ఇదే మీ 60 ఏళ్ల జీవితానికి అసలైన నిర్వచనం. మీ పేరు, గౌరవం, అవార్డులన్నీ మీ కష్టం, నిజాయితీ

# దేశభక్తిని పెంపొందించాలి: ఎమ్మెల్యే బండ్ల



**జోగులాంబ గద్వాల ప్రతినిధి, ఆగస్టు 15 (జనంసాక్షి):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటాలని కోరారు. గద్వాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరికీ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వేచ్ఛా భారతంలో ప్రతి పౌరుడు సమానంగా అభివృద్ధి ఫలాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు సాగాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి



**కల్వకుర్తి,ఆగస్టు 15(జనంసాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దాసుపల్లిలో రైతుల కోసం జాతీయ జెండా కార్యక్రమం



**తెలకపల్లి, ఆగస్టు 15, (జనంసాక్షి):** దేశంలోనే ఎక్కడ లేని విధంగా దాసుపల్లి గ్రామంలో రైతులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో జాతీయ జెండా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రైతుబిడ్డ చీమర్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రైతుల సమస్యలు, వ్యవసాయానికి సంబంధించిన అంశాలు, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు అవసరమైన సూచనలు తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని రైతుల సమస్యలను చర్చించుకునే వేదికగా ఉపయోగించుకోవడంతో పాటు, వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలపై పరస్పరం అవగాహన పెంచుకునేలా రూపొందించారు. దేశానికి రైతులు ఎంతో అవసరమని, ప్రజలు వ్యవసాయాన్ని వదిలిపెట్టకుండా వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని నిర్వాహకులు సూచించారు. ముఖ్యంగా యువ రైతులు వ్యవసాయం పట్ల ఆసక్తి, మక్కువ పెంచుకోవాలని, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించాలని కోరారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో పాటు సేంద్రియ విధానాలను ప్రోత్సహించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు తదితర వస్తువులను సకాలంలో అందించి రైతులకు అండగా నిలవాలని కోరారు. రైతులు దేశంలోనే అగ్రగామిగా నిలిచేలా ప్రభుత్వం మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ఐక్యత, వ్యవసాయ పరిరక్షణ, యువతను వ్యవసాయం వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# వెల్దండలో మువ్వన్నెల రెపరెపలు..



**వెల్దండ, ఆగస్టు 15(జనంసాక్షి):** వెల్దండ మండలంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు వివిధ పార్టీల, సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. గ్రామ పంచాయతీలో సర్పంచ్ యాదమ్మ,సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ జూపల్లి భాస్కరరావు,పోలీస్ స్టేషన్లో సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై యుగంధర్ రెడ్డి,తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కార్తీక్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో సులోచన, విద్యాధికారి చంద్రుడు,వెటర్నరీ ఆసుపత్రిలో డాక్టర్ వనజ, గిరిజన భవనంలో అజిత్ నాయక్,గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, సబ్ స్టేషన్ లో ఏఈ, మహిళా సమాఖ్య కార్యాలయంలో జయమాలిని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాచూర్, పెద్దాపూర్,కొట్ర గ్రామాల సర్పంచులు శ్రీనివాసులు, అనూష కృష్ణ,శారద చెన్నయ్యలు ప్రథమ స్థానంలోని విద్యార్థులకు రూ.10 వేలు,ద్వితీయ స్థానంలోని విద్యార్థులకు రూ.5 వేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యస్వీఈపి స్టాల్ ఏర్పాటు

- మునగాకు పౌడర్ పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన



**చిలప్ చెడ్,15ఆగస్టు (జనంసాక్షి):** మెదక్ జిల్లా చిలప్ చెడ్ బ్లాక్‌లో యస్వీఈపి కార్యక్రమంలో భాగంగా మునగాకు పౌడర్ తయారీ యూనిట్ నిర్వహిస్తున్న వనజ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేశారు. స్టాల్‌లో మునగాకు పౌడర్ తయారీ విధానం, దాని పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు, వినియోగం తదితర అంశాలను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా డిఆర్డివో సార్,ఏడిఎల్, డి ఆర్డివో,మేడం స్టాల్‌ను సందర్శించి మునగాకు పౌడర్ తయారీ, ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. స్థానికంగా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ తయారు చేస్తున్న ఉత్పత్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాన్ –ఫార్మ డీపీఎం, యస్వీఈపి, ఏపీఎం, యస్వీఈపి మెంటర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మినరల్ వాటర్ ప్యూరి ఫైయర్ అందజేత



**కోహెడ, ఆగస్టు 15(జనంసాక్షి):** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామం లో శనివారం ఆగస్టు 15ను పురస్కరించుకొని గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు శుద్ధిత త్రాగునీరు (మినరల్ వాటర్) సమస్య ఉన్నది అని తెలుపగానే వెంటనే స్పందించి ముందుకు వచ్చినటువంటి స్థానిక 3వ వార్డు సభ్యులు బండి సాత్విక-భూపతి వారి యొక్క తల్లి-తండ్రులు కీ.శే బండి ప్రభాకర్ -సరోజన జ్ఞాపకార్థం "వాటర్ ప్యూరిఫైర్ " మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీరాముల పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం, అలాగే గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే పాఠశాలలో చదువుకున్న ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధి సహకరించి మన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన భాధ్యత ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**వెల్దుర్తి, ఆగస్టు 15(జనంసాక్షి):** మాసాయిపేట 44వ జాతీయ రహదారిపై బంగారమ్మ దేవాలయ సమీపంలోని గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది సంఘటన శనివారం జరిగింది. మండల పరిధిలోని నడిమిగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఓ తండాకుచెందిన మాలోత్ మనీ(40)కూరగాయలు తీసుకొని వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్ట్ పోస్టుమార్టం నిమిత్తం తూప్రా ప్రభుత్వ మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా టాపర్లకు నగదు ప్రోత్సహకం ప్రదానం



**నర్వ, 15 ఆగస్టు (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవరణలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులు తెలుగు, హిందీ ఇంగ్లీష్ భాషలలో చేసిన ఉపన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.అలాగే విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు విశేషంగా అలరించాయి.స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు.వారికి పదివేల రూపాయల ప్రైజ్ ఇస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, మన్యం రాజు,శ్రీశైలం,మల్లేష్, అబ్దుల్ సలీం, తదితరులు పాల్గొన్నారు. వార్డు మెంబర్లు లక్ష్మి,భాగ్యలక్ష్మి, సంగం బలన్న, పాఠశాల పూర్వపు చైర్మన్ అయ్యన్న, పూర్వ విద్యార్థి ఆర్. అయ్యన్న, తిమ్మకోళ్ల శ్రీనివాసులు,గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో చిన్నారి మురిపెము



**జడ్చర్ల, ఆగస్టు 15 (జనంసాక్షి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేసరి వర్ణ దుస్తులు ధరించి, చేతిలో జాతీయ జెండా పట్టుకున్న చిన్నారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రేపటి భవిష్యత్తు అయిన చిన్నారుల్లో దేశభక్తి పెంపొందించాలని ఆకాంక్షిస్తూ చిన్నారి శుభాకాంక్షలు తెలిపింది.

# వనపర్తిలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 15(జనంసాక్షి):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ రుచులు' హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడు సర్వేశ్వర్‌రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే.. ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. పట్టణం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఇటువంటి హోటల్ ఏర్పాటు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మర్రికుంటలోని మీసాల రామన్న అక్షయ రికార్డింగ్ స్టూడియోలో నాగేంద్ర సాగర్ ఎమ్మెల్యేపై రచించిన పాటను మేఘారెడ్డి ఆవిష్కరించారు. తనపై అభిమానంతో పాటను రచించిన నాగేంద్ర సాగర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరే రాములు, కాంగ్రెస్ నాయకులు బ్రహ్మంచారి, యాపర్ల రామిరెడ్డి, విజయవర్ధన్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







**రక్తదానంలో ఆదర్శంగా నిలిచిన ఎమ్మెల్యే మేఘారెడ్డి...**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో రక్తాన్ని సేకరించి, అవసరమైన వారికి రక్తం అందించేందుకు సహకరించినందుకు ఆయనకు ప్రశంసా జ్ఞాపిక లభించింది. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అందజేసిన ఈ ప్రశంసా జ్ఞాపికను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వనపర్తికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్వీకరించారు. రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు సహకరించిన ఎమ్మెల్యే సేవలను ఈ సందర్భంగా అభినందించారు. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# న్యాయ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

- **జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కాసర్ల అవినాష్**

**మక్తల్, ఆగస్టు 15(జనంసాక్షి):** న్యాయ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని, ప్రస్తుత సమాజంలో న్యాయ హక్కులపై అవగాహన ఎంతో ముఖ్యమని జూనియర్ సివిల్ జడ్జ్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కాసర్ల అవినాష్ సూచించారు. శనివారం మక్తల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ సేవలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ మాట్లాడుతూ విద్యార్థినిలు అన్ని విషయాల పై ఇప్పటినుంచే అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా బాలికలకు పోక్సో చట్టం, బాల్య వివాహాల నియంత్రణ చట్టం, ఇతర చట్టాల గురించి కనీస అవగాహన ఉండాలని అన్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమాన హక్కులను కల్పించిందని, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు అందరికీ సమానంగా ఉంటాయన్నారు. ఆదేశిక సూత్రాల్లో భాగంగా ఆర్టికల్ 39a అందరికీ సమాన న్యాయం అందించడంతో పాటు పేదవారికి ఉచితంగా న్యాయ సేవలు పొందే హక్కును కల్పిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా కష్టపడాలని సూచించారు. ప్రస్తుత మున్న టెక్నాలజీని జీవిత లక్ష్యాలు సాధించడం కోసం వినియోగించాలని అన్నారు. ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందని వారి త్యాగాలను మరవరాదని, దేశ గౌరవాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. ఇంతకుముందు మక్తల్ కోర్ట్ ఆవరణలో జాతీయ జెండాను అవినాష్ ఎగురవేసి, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపరింటెండెంట్ జె.హన్మంతరావు, సూపరింటెంట్ మల్లికార్జున్, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య, అద్యకేట్లు తిమ్మన్న, దత్తాత్రేయ, ఆడెం శ్రీనివాసులు, రంకుల ఆనంద్, సూర్య ప్రకాష్, దేవసూగురు సునీత, సతీశ కుమారి, వేంకటేశ్ గౌడ్, శివ కుమార్, స్కూల్ సిబ్బంది, లాయర్లు, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు ఉత్తమ సేవా పురస్కారం



**కల్వకుర్తి, ఆగస్టు 15(జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీపాద శర్వాణి సేవలను ప్రభుత్వం గుర్తించింది. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపిక చేసి ఉత్తమ సేవ పురస్కారాన్ని అందజేసింది.శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రొ. శ్రీపాద శర్వాణి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం విద్యార్థుల కోసం ప్రత్యేక యూనిఫామ్ ఏర్పాటు చేయడంతో పాటు దాతల సహకారంతో కళాశాల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, కళాశాల మౌలిక వసతుల మెరుగుదలకు నిరంతరం కృషి చేశారు. ఆమె సేవలను గుర్తించి 2026 సంవత్సరానికి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి పురస్కారం అందజేయడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు నగదు అందజేసిన మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి



**మల్లకల్ ఆగస్టు 15(జనంసాక్షి):** మండల పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి హాజరై పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి అక్షయ కు 5000 వేల రూపాయలు,రెండవ బహుమతి అఖిలేష్ కు 3000 రూపాయలు, మూడవ బహుమతి శివకృష్ణకు 2000 వేల రూపాయలను నగదు అందజేశారు.బ్యాంక్ ఉద్యోగస్తుడు సోమన్న కూడా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి దోని తిమ్మప్ప 3,000 రూపాయలు అందజేశారు.అమరవాయి గ్రామ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అందుకు నా వంతుగా ఎల్లప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నరేష్,ఉపసర్పంచ్ రంగన్న,మహేష్,పాఠశాల ఉపాధ్యాయులుగ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసలు



కేటీ దొడ్డి, ఆగస్టు 15(జనంసాక్షి): ఉత్తమ సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్న పలువురు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా ఫరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమసేవా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో కేటిదొడ్డి తహసీల్దార్ కరుణకర్, కేటిదొడ్డి ఎస్ఐ పి.శ్రీనివాసులు, నందిన్నె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చందన, కుచినెర్ల ఏఇఓ కిరణ్ కుమార్ రెడ్డి, కొండాపురం గ్రామ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు, రాష్ట్ర గొర్రెలు మరియు బర్రెల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ, జిల్లా అదనపు కలెక్టర్ లు, ఉద్యోగులు, వారిని అభినందించారు.

## ఉత్తమ సేవలకు డి.పి.ఆర్.ఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జి. కృష్ణయ్యకు ప్రశంసా పత్రం



మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 15(జనంసాక్షి):
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా ప్రజా సంబంధాల అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ జి. కృష్ణయ్యను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించింది. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణయ్య చేతుల మీదుగా జి. కృష్ణయ్యకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారం, ప్రజలకు సమాచారాన్ని అందించడం, కార్యాలయ బాధ్యతలను సకాలంలో నిర్వర్తించడంలో జి.కృష్ణయ్య చూపిన నిబద్ధత, కృషిని మంత్రి అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మల్లకల్,ఆగస్టు 16 (జనంసాక్షి): మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీహరి, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ రూన్సీరాణి, ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ శ్రీలతరెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ వద్ద జిహెచ్ఎం సురేష్ జాతీయ జెండానుఎగరవేశారు.మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యవసాయ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల మహిళా సమాఖ్య, పశువైద్యశాల, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,నరేందర్, నారాయణ,చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఐ మహేందర్,సీనియర్ అసిస్టెంట్ కరీం,ఏవో రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్‌లో సోమవారం నుండి మండల స్థాయి ప్రజావాణి

• ప్రతి సోమవారం ఉదయం 10 నుండి 1 గంట వరకు

శ్రీరంగాపూర్, ఆగస్టు 16 (జనంసాక్షి): ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం శ్రీరంగాపూర్ మండలంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎంపీఓ రాజు కార్యాలయం తెలిపింది. తేదీ: 17/08/2026 సోమవారం నుండి సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రదేశం శ్రీరంగాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తారు.కావున మండలంలోని ప్రజలు తమ సమస్యలతో నేరుగా హాజరు కావాలని ఎంపీఓ రాజు శ్రీరంగాపూర్ ప్రజలను కోరారు.

## నాగరాలలో రూ.30 లక్షలతో ఫుడ్ స్టోరేజ్ గోదాం నిర్మాణానికి భూమి పూజ

• ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి చొరవతో రైతులకు ఊరట



శ్రీరంగాపూర్, ఆగస్టు 15 (జనంసాక్షి):
నాగరాల గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి వీలుగా రూ.30 లక్షలతో నిర్మించే ఫుడ్ స్టోరేజ్ గోదాంకు ఈరోజు భూమి పూజ నిర్వహించారు.నాగరాల గ్రామంలో ధాన్యం నిల్వకు స్థలం లేక రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ గుంటి మహదేవ్ వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డిగారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి రూ.30 లక్షలతో ఫుడ్ స్టోరేజ్ గోదాం మంజూరు చేయించారు.ఇందులో భాగంగా నాగరాల గ్రామం రెండవ సెంటర్ లో సర్పంచ్ గుంటి మహదేవ్ అధ్యక్షతన గోదాం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జరిగింది.రైతుల కోసం రూ.30 లక్షలతో గోదాం మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి కి నాగరాల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సి. కురుమయ్య, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్. నరేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సెక్రటరీ యాదగిరి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీ డి.అమరవాయి



మల్లకల్, ఆగస్టు 15(జనంసాక్షి): గద్వాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం జిల్లాలోని పలు గ్రామాలు ఉత్తమ అభివృద్ధి పంచాయతీలుగా ఎన్నికయ్యాయి.మల్లకల్ మండలం డి.అమరవాయి ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎన్నికైయింది. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషషేక్,ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసపత్రాన్ని సర్పంచ్ తూంకృష్ణారెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా తుమ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అమరవాయి గ్రామం జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎన్నికైనందున సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే బండ్ల.కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా నావంతు కృషి చేస్తానని అన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న విద్యాధికారి



అయిజ, ఆగస్టు 15(జనంసాక్షి):
జోగులాంబ గద్వాల జిల్లా విద్యా శాఖ కు విశిష్ట సేవలు అందించి ఈరోజు 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌరవ కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా బెస్ట్ కమెండేషన్ అవార్డ్ పొందిన ఐజ మండల విద్యాధికారి శ్రీ డి. రాములు మరియు ఉపాధ్యాయులను ఎం ఆర్ సి సిబ్బంది పేరడైజ్ గ్రౌండ్ నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అనారోగ్యాన్ని లెక్కచేయకుండా జాతీయ పతాకానికి గౌరవం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

• తీవ్ర జ్వరంతోనూ మెదక్ కోట ఎక్కిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ టౌన్, ఆగస్టు 15 (జనంసాక్షి): వైరల్ ఫీవర్‌తో పాటు తీవ్ర జ్వరంతో బాధపడుతున్నప్పటికీ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై తన దేశభక్తి, ప్రజాసేవ పట్ల నిబద్ధతను చాటుకున్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలకు హాజరై జాతీయ పతాకావిష్కరణల్లో పాల్గొన్నారు.

శనివారం ఉదయం 8.15 గంటలకు రాందాస్ చౌరస్తాలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అనంతరం 8.30 గంటలకు చారిత్రక మెదక్ కోటకు చేరుకున్నారు. తీవ్ర జ్వరంతో నీరసంగా ఉన్నప్పటికీ కోటను పూర్తిగా ఎక్కి పైభాగానికి చేరుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

తదుపరి ఉదయం 9.30 గంటలకు మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్మిక, ఉపాధి శాఖ మంత్రి, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జి. వివేక్ వెంకటస్వామితో కలిసి పాల్గొన్నారు.

**అనారోగ్యం కంటే బాధ్యతకే ప్రాధాన్యం...**

తీవ్ర జ్వరంతో ఉన్నప్పటికీ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను రద్దు చేసుకోకుండా వరుసగా హాజరైన ఎమ్మెల్యే రోహిత్ రావు తీరుపై స్థానికులు, నాయకులు, కార్యకర్తలు ప్రశంసలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా అనారోగ్య పరిస్థితుల్లోనూ మెదక్ కోటను పూర్తిగా ఎక్కి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ప్రత్యేకంగా నిలిచింది. ప్రజాప్రతినిధిగా జాతీయ పర్వదినానికి, ప్రజలతో



తనకున్న అనుబంధానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించిందని పలువురు పేర్కొన్నారు. అయితే తీవ్ర జ్వరంతో వరుస కార్యక్రమాల్లో పాల్గొనడంపై అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు...**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తీవ్ర జ్వరాన్ని సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని మెదక్ కోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే రోహిత్ రావు నిబద్ధత వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..



**పాపన్నపేట, ఆగస్టు 15(జనంసాక్షి) :** 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శని వారం పాపన్నపేట మండల వ్యాప్తంగా జాతీయ పతాకా విష్కరణ వేడుక ఘనంగా జరిగింది. పాపన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,ఎంపీడీఓ కార్యాలయంలో డిఎల్ పివో యాదయ్య, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో శ్రీనివాస రాజు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద తహశీల్దార్ సతీష్ కుమార్, ఠాణాలో ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ సహకార సంఘం వద్ద సొసైటీ చైర్మన్ గునిశెట్టి మల్లేశం,జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ నర్సింలు,జడ్పీ పాఠశాలలో ప్రిన్సిపాల్ మహేశ్వర్,ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థాన కార్యాలయం వద్ద సిబ్బంది,మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈవో ప్రతాప రెడ్డి, చేనేత సహకార సంఘం వద్ద చైర్మన్ కొడపాక విఠల్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



**అల్లాదుర్గం ఆగస్టు 15 (జనం సాక్షి):** అల్లాదుర్గం మండలం లోని ఆయా గ్రామాల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం నాడు ప్రజలు వైభ వంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో మువ్వన్నెల జెండాలు రెపరెప లాడాయి. మండలంలోని వివి ధ పంచాయతీల వద్ద గ్రామ సర్పంచులు జాతీయ జెండా ఎగరవేశారు.



**చేర్యాల, ఆగస్టు 15(జనంసాక్షి):** చేర్యాల మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగుర వేసి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.



**కౌడిపల్లి ఆగస్టు 15, (జనంసాక్షి):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో శనివారం రోజు 80 స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. మొదటగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి శ్రీనివాసరావు, బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సారా రామాగౌడ్, ఆర్య వైశ్య సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు కౌడ శ్రీనివాస్ గుప్త, బిఆర్ఎస్ నాయకులు పోల నవీన్, వార్డు సభ్యులు సందీప్, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.



**తూప్రాన్, ఆగస్టు 15(జనంసాక్షి):** ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో జరిగాయి. తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ బావయ్య, తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి నరేందర్ గౌడ్, తూప్రాన్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కీర్తన విట్టల్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ లు టోల్ గేట్ వద్ద ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆర్యవైశ్య సంఘంలో అధ్యక్షులు శ్రీనివాస్ పథకా విష్కరణ చేశారు.



**పుల్కల్, ఆగస్టు15 (జనంసాక్షి):** మండల కేంద్రం పుల్కల్‌తో పాటు, వివిధ గ్రామాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనం గా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటు కున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ముందర స్పెషల్ ఆఫీసర్ బాలరాజ్,తహసీల్దార్ కార్యా లయం ముందర తహసిల్దార్ కృష్ణ, జడ్పీహెచ్ఎస్ లో ఎంఈఓ శంకర్,కేజిబీవీలో స్పెషల్ ఆఫీసర్ ఇందిరా జెండాను ఆవిష్కరించారు.



**తూప్రాన్ ఆగస్టు 15(జనంసాక్షి):** తూప్రాన్ గీతా స్కూల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రాఘవేందర్ గౌడ్ పాఠశాల చైర్మన్ పి. ఉష జాతీ య జెండాను ఎగురవేశారు. కరస్పాండెంట్ రామాంజ నేయులు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. విలువల తో కూడిన వ్యక్తిత్వం, జాతీయ భావాలు కలిగి యుండి తల్లిదండ్రులు మరియు సమాజం పట్ల బాధ్యతతో వ్యవ హరించాలని కోరారు.



**నంగునూరు, ఆగస్టు 1 (జనంసాక్షి):** నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. నంగునూరు మండల కేంద్రంలోని తహ సిల్దార్ కార్యాలయం వద్ద వద్ద ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రభాకర్ రావు జెండా ఆవి ష్కరణ చేయడం జరిగింది. వెంకటాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద నంగునూరు మండలం సర్పం చుల ఫోరమ్ అధ్యక్షులు స్థానిక సర్పంచ్ రేకులపల్లి సంతోష్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడంజరిగింది.



**అమీన్పూర్, ఆగస్టు15, (జనంసాక్షి):** అమీన్పూర్ మండల పరిధిలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అమీన్పూర్ తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వెంకటేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అమీన్పూర్ సైబరాబాద్ మున్సిపల్ సర్కిల్ లో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, నందారం నర్సింహ గౌడ్ లు ఆయా కాలనీల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.



**సదాశివపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** సిపిఐ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. తాజోద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.



**న్యాల్‌కల్, ఆగస్టు 15(జనంసాక్షి):** 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉత్సాహంగా జాతీయ జెండా ను ఊరూరా ఆవిష్కరించారు. జెండాను ఎగరవేసి వం దన సమర్పణ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారుల బృందం, సర్పంచులు, అధికార ప్రతిపక్ష పార్టీ శ్రేణులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



**హత్నూర, ఆగస్టు 15(జనంసాక్షి):** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శని వారం మండలం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన గీతాన్ని ఆలపించారు.విద్యార్థులు గ్రామాల్లోని ప్రధాన దారుల వెంట నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.



**శివ్వంపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** 80 వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పరిష్కరించుకొని సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



**కొల్చారం, ఆగస్టు 15 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలను శని వారం ఘనంగా నిర్వ హించారు. మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యా లయం, ఎంపీడీవో కార్యాలయం, వ్యవసాయ అధికారి (ఏవో) కార్యాలయం, ఎంఈవో కార్యాలయాలతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.



**చిన్నశంకరంపేట ఆగస్టు 15(జనంసాక్షి):** చిన్న శంకరం పేట మండల వ్యాప్తంగా 80 స్వాతంత్ర దినోత్సవ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శివానందం, తాసిల్దార్ కార్యా లయంలో మాలతి, మండల విద్యా వనరుల కేంద్రం ముందు విద్యాధికారి భీమ్లా రాథోడ్, ఎంపీడీవో కార్యా లయం నందు దామోదర్, వ్యవసాయ కార్యాలయం ముందు లక్ష్మీ ప్రవీణ్, పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, తోపాటు ప్రభుత్వ కార్యాల యాలు విద్యాసంస్థలు గ్రామపంచాయతీలు గజగట్లపల్లి లో సర్పంచ్ నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు గాల య్య గ్రామ సెక్రెటరీ సంతోష్, ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కుల సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు.



**శివ్వంపేట, ఆగస్టు 15(జనంసాక్షి):** 80వ భారత స్వాతంత్ర ధినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివంపేటలో శనివారం భారత స్వాతంత్ర ధినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమంలో ఉప తహసిల్దార్ బషీర్ హుస్సేన్, ఆర్ఐ నిరం జన్, సొసైటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ఎంపీఓ తిరు పతి రెడ్డి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మిడ్జిల్, ఆగస్టు 15(జనంసాక్షి):**
మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ. ప్రైవేటు పాఠశాల. కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు శనివారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. వివిధ కార్యాలయాల్లో జాతీయ తోరణాలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి జెండా పండుగను జరుపుకున్నారు తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ రాఘవేంద్ర రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో. ఆయా పాఠశాలలు. కళాశాల అధికారులు. జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతంత్ర ఉత్సవాలలో అధికారులు. రాజకీయ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.



**శ్రీరంగాపూర్, ఆగస్టు 15(జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రధాన కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ మండల పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ హిమబిందు, పిఎసిఎస్ కార్యాలయంలో జగన్నాథం నాయుడు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సునీత, తాసిల్దార్ కార్యాలయంలో వరలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇ.జె. మోజెస్, రైతు వేదికలో ఏవో హిమావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**రేవల్లి, ఆగస్టు 15(జనంసాక్షి):**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం, జన జాగృతి సంఘం ఆధ్వర్యంలో తల్పునూర్ గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు జి.కుర్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.



**కృష్ణ, ఆగస్టు 15 (జనంసాక్షి):**
కృష్ణ మండలం పరిధిలోని అన్ని 13 గ్రామపంచాయతీ ప్రాంగణంలో, శనివారం ఘనంగా 80వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో, శ్రీనివాస్, ఎంపీడీవో ఎన్ కిషోర్, చెక్ పోస్ట్ ఎక్సైజ్ పోలీసుల బృందం, హిందుపూర్ పశు వైద్య కేంద్రంలో రమణ సిద్ధార్థ్, అసిస్టెంట్ లింగప్ప, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై నవిద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే గ్రామ, గ్రామాన పంచాయితీ కార్యాలయం ఆవరణలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ , పాఠశాలలపై, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, జాతీయ, జెండా అవిష్కరణ చేశారు.



**మహమ్మదాబాద్, ఆగస్టు15 (జనంసాక్షి):**
మండలవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. మహమ్మదాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో విద్యాసాగర్‌రెడ్డి, రైతువేదికలో వ్యవసాయ అధికారి నరేందర్,ఎంపీడీవో కార్యాలయంలో నరేందర్‌రెడ్డి,జాతీయ జెండాను ఆవిష్కరించారు.



**తెలకపల్లి, ఆగస్టు15(జనంసాక్షి):**
మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచె వివిధ పాఠశాలల విద్యార్థులు జాతీయ జెండాలను చేత పట్టుకొని మండల పురవీధుల గుండా ప్రభాత్ బేరి నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో, సింగిల్ విండో కార్యాలయం ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో, పాఠశాలలో సంబంధిత అధికారులు ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు, గ్రామాల సర్పంచులు జాతీయ పథకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.



**బాలానగర్, ఆగస్టు 15(జనంసాక్షి):**
మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం గౌతపూర్ గ్రామం స్వాతంత్ర్య సంబరాలతో పులకించింది. దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద జాతీయ జెండాను గౌరవపూర్వకంగా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం అందరూ జాతీయ గీతాన్ని ఆలపించి, అమరవీరులకు నివాళులర్పించారు.

**రేవల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి):**



రేవల్లి మండలంలోని తల్పునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2025-26 సంవత్సరానికిగాను ఎస్ఎస్సి ఫలితాలలో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు గ్రామానికి చెందిన రేవల్లి మండల జనంసాక్షి విలేఖరి టి.శేఖర్ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎం.భరత్ కుమార్ 5000/-, రెండవ బహుమతి కే.పావని 3000/-, మూడవ బహుమతి చందన 2000/-విద్యార్థులకు అందజేశారు.



**రాజాపూర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల్లీ గల్లీలో మన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రజలు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాధాకృష్ణ, నాయబ్ తహసీల్దార్ భారతి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ ఓ లక్ష్మీబాయి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్ట్ 15(జనంసాక్షి):**
దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలర్పించిన సమర యోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



**గద్వాల, ఆగస్టు 15 (జనంసాక్షి):**
శ్రీ చైతన్య పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి,జాతీయ స్ఫూర్తి నిండిన వాతావరణంలో ఘనంగా జరిగాయి.తెల్లవారుజామునే విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రభాత భేరీతో పరిసరాలు సందడిగా మారాయి. అనంతరం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకలకు శ్రీకారం చుట్టారు.




**మిడ్జిల్, ఆగస్టు 15(జనంసాక్షి):**
మండలంలోని మసి గుండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటలు. ఉపన్యాసాలు. చదువులు ప్రతిభ చాటున విద్యార్థి విద్యార్థులకు శ్రీజ పాల డైరీ తలకొండపల్లి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



**కేటీ దొడ్డి, ఆగస్టు 15(జనంసాక్షి):** దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మిన్నంటిన వేళ, మండలంలోని కుచినేర్ల గ్రామంలో శనివారం వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కే. కృష్ణయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, యువకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**అయిజ, ఆగస్టు 15(జనంసాక్షి):**
అయిజ పట్టణ కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర వేడుకలను జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జ్యోతి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడారు.




**కల్వకుర్తి,ఆగస్టు 15,(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా మండలం వ్యాప్తంగా 81వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మధుసూదన్ గౌడ్‌కు ఉత్తమ కండక్టర్ అవార్డు



**జడ్చర్ల, ఆగస్టు 15 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణానికి చెందిన సాంబ మధుసూదన్ గౌడ్ విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. నాగర్ కర్నూల్ ఆర్‌టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన ఉత్తమ కండక్టర్ అవార్డు స్వీకరించారు. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డిపోలో నిర్వహించిన వేడుకల్లో అసిస్టెంట్ డిపో మేనేజర్ (సీఐ) జోగమ్మ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన నిబద్ధత, ప్రతిభకు గాను మధుసూదన్ గౌడ్‌కు పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆయనకు తోటి ఆర్‌టీసీ ఉద్యోగులు, సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ దేవేందర్‌కు పురస్కారం



**చేర్యాల, ఆగస్టు15(జనంసాక్షి):** చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిం టెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న పూస దేవేందర్‌కు అరుదైన గౌరవం దక్కింది. 80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కలెక్టర్ కె. హైమవతి చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. చేర్యాల ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డా.దేవేందర్ చూపిన నిబద్ధతను ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ, రోగులకు నిరంతర వైద్య సేవలు కల్పించడంతో పాటు విధుల పట్ల చూపిన అంకితభావానికి గుర్తింపుగా అధికార యంత్రాంగం ఈ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేసింది. సూపరింటెండెంట్‌కు పలువురు అభినందనలు తెలిపి హార్దిక శుభా కాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు ఆర్.ఓ.వాటర్ ప్యూరిఫైర్ అందజేత

**సామాజిక సేవే లక్ష్యంతో ముందు వెళ్తున్న జర్నలిస్ట్ సంతోష్ రావు**



**రేగోడ్, ఆగస్టు15(జనంసాక్షి):** విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రేగోడ్ మండలం టీ.లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆర్.ఓ. వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సుమారు రూ.10 వేల విలువైన ఆర్.ఓ. వాటర్ ప్యూరిఫైర్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అందజేశారు.రేగోడ్ మండల విజన్ ఆంధ్ర జర్నలిస్ట్, లయన్స్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి శాంరాయినోళ్ళ సంతోష్ రావు, గోవింద్ రావు సోదరులు కలిసి ఈ వాటర్ ప్యూరిఫైర్‌ను పాఠశాలకు అందించారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా సంతోష్ రావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు విద్యపై పూర్తి స్థాయిలో దృష్టి సారించగలరని అన్నారు. "మానవ సేవయే మాధవ సేవ" అనే భావనతో యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలనే సందేశం వెలువడింది. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఉపాధ్యాయులు, స్థానికులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# త్యాగధనుల ఆశయ సాధనే మన ముందున్న కర్తవ్యం

- సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రజల్లో చైతన్యం అవసరం
- మహబూబ్‌నగర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు









**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15(జనంసాక్షి):** అమరుల త్యాగాలు, వారి ఆశయాలకు అనుగుణంగా ముందడుగు వేసినప్పుడే వారికి ఘన నివాళి అర్పించినట్లవుతుందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మువ్వన్నెల జెండాను ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరేడ్‌లో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...** దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ వంటి ఎందరో మహనీయులు దేశం కోసం పోరాడారని అన్నారు. డా.బీ.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కూడా ఎందరో బలిదానాలు చేశారని, సబ్బండ వర్గాలు ఉద్యమించాయని గుర్తుచేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.

**సామాజిక రుగ్మతలపై ప్రభాత భేరి...**

స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా సమాజంలో ఇంకా కొన్ని సాంఘిక దురాచారాలు, సామాజిక రుగ్మతలు వేళ్లూనుకుని ఉండటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువతలో కొందరు మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆందోళన వెలిబుచ్చారు. సమాజంలో నేరాలు, ఘోరాలు, దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. స్వాతంత్ర్య భారతం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వంటి ఎన్నో కలలను సాకారం చేసుకున్నామని, అయితే ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందని అన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారు.

**అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం... అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం..**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దులుగా ముందుకు తీసుకెళ్తోందని మంత్రి జూపల్లి వివరించారు. పాలమూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టిందని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నా మని వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి స్మార్ట్ రేషన్ కార్డులు భరోసా

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి
- వేడుకగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి):**

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్‌లో ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన కుటుంబాలకు అందిస్తున్నామని చిన్నారెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల పరిధిలో 2,77,455 నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం తదితర ప్రయోజనాలకు కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని అన్నారు.పేదలకు ఆహార భద్రతతో పాటు విద్య, వైద్యం, గృహ వసతి, ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. సన్న రకాల ధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.

**ఆకలి విలువ తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి...**

ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఆకలి విలువ తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు వారి ఆత్మగౌరవం, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీపై లబ్ధిదారుల అభిప్రాయాలను ఎంపీ స్వయంగా తెలుసుకున్నారు. ప్రజలు సంతోషంగా ఉన్నారని, వారి అభిప్రాయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

**జిల్లాలో 5.99 లక్షల మందికి సన్న బియ్యం...**

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 2,79,133 రేషన్ కార్డుల పరిధిలోని 5,99,238 మంది లబ్ధిదారులకు 552 రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున బియ్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 40,765 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, పాత కార్డుల్లో 1,07,309 మంది కొత్త కుటుంబ సభ్యులను చేర్చామని కలెక్టర్ వివరించారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన మూడు నెలల కోటా కింద 17,144.358 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచు కుటుంబాలకు అంత్యోదయ అన్నయోజన కార్డులు మంజూరు చేసి, వారికి ప్రతి నెలా 34 కిలోల బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్న గ్రామాల్లో ప్రజలు రేషన్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా, అవసరమైన చోట రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బియ్యం నాణ్యత, నిల్వ, రవాణా, పంపిణీపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.

**11 మందికి కారుణ్య నియామక పత్రాలు...**

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముందు ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ కలిసి 11 మంది వారసులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ తదితర పోస్టులకు నియామక పత్రాలను అందించారు.కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవసహాయం, ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, రేషన్ డీలర్లు, 20 మండలాలకు చెందిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి: జిల్లా ఎస్పీ వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు15(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకునిశనివారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నారాయ ణపేట జిల్లా ప్రజలకు, జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూఎందరో స్వాతంత్ర్య సమరయో ధులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేయడం వల్లే నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయు వులు పీలుస్తూ స్వతంత్రంగా జీవిస్తున్నా రని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకో వాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశ సేవకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

**ప్రజాసేవే పోలీసుల ప్రధాన లక్ష్యం...**

జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ అభినందించారు. ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో మరింత సమర్థవంతంగా పనిచేసి నారాయణపేట జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, నిజాయితీతో, క్రమశిక్షణతో నిర్వర్తించా లని తెలిపారు. ప్రజల సమస్యలను సానుభూతి తో విని, వారికి చట్టపరంగా తక్షణ సహాయం అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు.తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా మంచి గుర్తింపు పొందిందని ఎస్పీ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పోలీస్



అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతికతను పూర్తిస్థాయి లో అలవర్చుకుని విధుల్లో సమర్థవంతంగా వినియో గించుకోవాలని సూచించా రు.సైబర్ నేరాలు, ఆధునిక నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తున్నందున పోలీస్ సిబ్బంది ఎప్పటిక ప్పుడు కొత్త సాంకేతికత, ఆధునిక పోలీసింగ్ విధానాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.

పోలీసులు ప్రజలకు చేరువగా ఉంటూ, ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తిం చాలని ఎస్పీ సూచించారు.ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, వారి సమస్యలను పరిష్కరించ డం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ప్రతి ఉద్యోగి తన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిం చాలని, పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా పనిచేయాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, డీఎస్పీ నల్లపు లింగ య్య, ఆర్ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైజింగ్-2047 లక్ష్యంతో అగ్రగామిగా తెలంగాణ

**ఉచిత విద్యుత్‌తో వేలాది కుటుంబాలకు ఊరట...**

గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. జిల్లాలోని 1,29,009 గృహ సర్వీసుల్లో 82,876 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయి. ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు రూ.11.47 కోట్ల సబ్సిడీ అందింది.

**మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం...**

నారాయణపేట పట్టణంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రూ.1.30 కోట్లతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను మహిళలే విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు రూ.12.93 లక్షల లాభం ఆర్జించారు.

మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 15,273 మంది విద్యార్థులకు యూనిఫాంలు కుట్టించారు. క్యాంటీన్లు, మిల్క్ పార్లర్లు, పాడి పశువుల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మహిళలకు జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నారు.

**ఉపాధి హామీ, ఆసరా ద్వారా అండ...**

జిల్లాలో 1,08,011 జాబ్ కార్డులు ఉన్నాయి. 2025--26లో 55,086 మంది కూలీలకు రూ.45.04 కోట్లకు పైగా ఉపాధి కల్పించారు. ఆసరా పించన్ల ద్వారా 72,213 మంది లబ్ధిదారులకు ప్రతి నెల రూ.18.06 కోట్లు పంపిణీ చేస్తున్నారు.

**సాగునీటి ప్రాజెక్టుకు రూ.4,725 కోట్ల పరిపాలనా అనుమతి...**

రిమక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.4,725 కోట్ల అంచనా వ్యయంతో ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఎకరాకు రూ.20 లక్షల పరిహారం చెల్లించే ప్రకారం ఇప్పటివరకు 3,112 మంది రైతులకు రూ.366.95 కోట్లు పంపిణీ చేశారు.

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు జిల్లాలో 469 ప్రభుత్వ పాఠశాలల్లో 54,680 మంది విద్యార్థులు, 11 కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో 4,063 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, మధ్యాహ్న భోజనం, గుడ్లు, రాగిజావ అందిస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 710 కంప్యూటర్లు అందించి ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు.

**వైద్య సేవల విస్తరణ...**

నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు 50 ఎంబీబీఎస్ సీట్లతో అనుమత ులు లభించాయి. నారాయణపేట జనరల్ ఆసుపత్రి ప్రస్తుతం 250 పడకలతో 20 విభాగాల్లో వైద్య సేవలు అందిస్తోంది. 24 గంటల అత్యవసర సేవలు, ఐ సీ యూ, సి టి స్కాన్, ఎక్స్‌రే, ఈ సీ జీ, అల్ట్రాసౌండ్, బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయి. మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లాలో 882 హెచ్ వీ పీ వ్యాక్సినేషన్ సెషన్లు నిర్వహించి 4,694 మంది బాలికలకు టీకాలు అందించారు.

**పరిశ్రమలు, ఉపాధికి ప్రోత్సాహం...**

టీ ఎస్ ఐ పాస్ ద్వారా జిల్లాలో 817 అనుమతులు జారీ చేశారు. ఎం ఎస్ ఎం ఈ - 2024 పాలసీ కింద ఎస్సీ, ఎస్టీ, జనరల్ కేటగిరీల పారిశ్రామిక వేత్తలకు రూ.334.28 లక్షల రాయితీలు అందించారు.

**పట్టణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి...**

నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల్లో లైబ్రరీలు, పార్కులు, చెరువుల అభివృద్ధి, ధోబీఘాట్లు, జంతు సంరక్షణ కేంద్రాలు, హైమాస్ట్ లైట్లు, సీసీ డ్రైన్లు, రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.

జిల్లాలోని 272 గ్రామ పంచాయతీలలో 974 మంది పారిశుధ్య సిబ్బంది ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**వన సంరక్షణకు ప్రాధాన్యత...**

2026--27 వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో అటవీ, అటవీయేతర ప్రాంతాల్లో 5.48 లక్షల మొక్కలు నాటారు. నిర్దేశించిన లక్ష్యంలో 42 శాతం సాధించారు. మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతోంది.

**పశు, మత్స్య రంగాలకు ప్రోత్సాహం...**

జిల్లాలో సుమారు 20.09 లక్షల పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు ఉన్నాయి. వీటికి వైద్య సేవల కోసం 16 ప్రాథమిక పశువైద్య కేంద్రాలు, 20 ఉపకేంద్రాలు, ఒక ప్రాంతీయ పశువైద్యశాల పనిచేస్తున్నాయి.

2026-27లో రిజర్వాయర్లు, చెరువుల్లో 95.34 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రతిపాదనలు పంపారు. మత్స్యకారుల ప్రమాద బీమా కింద ఇప్పటివరకు 7 కుటుంబాలకు రూ.35 లక్షలు మంజూరు చేశారు.

**సన్నబియ్యం, పౌర సరఫరాల ద్వారా పేదలకు అండ...**

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 1,71,037 స్మార్ట్ రేషన్ కార్డులు ప్రభుత్వం అందించింది. మహాలక్ష్మి పథకం ద్వారా 70,120 మంది లబ్ధిదారులకు 1,83,969 సిలిండర్లు సబ్సిడీపై అందించి రూ.4.66 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు. రబీ 2025-26లో 163 కొనుగోలు కేంద్రాల ద్వారా 27,120 మంది రైతుల నుంచి 1,53,080 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.366 కోట్ల విలువతో కొనుగోలు చేశారు.

**పోలీసు శాఖ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ....**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రూ.5.58 కోట్లతో ధన్వాడ పోలీస్ స్టేషన్, నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించారు. బాధిత మహిళలు, బాలికల సంరక్షణ కోసం జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ఏర్పా టు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి, ప్రతి నెల రోడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారు.

**క్రీడల్లో నారాయణపేట ప్రతిభ...**

2వ ఎడిషన్ ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలను గ్రామ, మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో నారాయణపేట జిల్లా క్రీడాకారులు 18 పతకాలు సాధించారు.

అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యాల స్ఫూర్తితో నారాయణపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులు, యువత, మహిళలు, రైతులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

చివరగా పరేడ్ మైదానంలో పశు వైద్య సంవర్ధక, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యా శాఖ, మత్స్య శాఖ, ఆయుధ ప్రదర్శన, మిషన్ భగీరథ, గృహ నిర్మాణ సంస్థ,కలెక్టర్, ఎస్పీ తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి తిలకించారు.

## అమరచింతలో ఘనంగా
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అమరచింత, ఆగస్టు 15 (జనంసాక్షి):** మున్సిపాలిటీ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ జాతీయ జెండాను ఎగురవేయ గా, అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎం స్వాతి.వ్యవసాయ కార్యాలయంలో ఏవో అరవింద్. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ జింక సువర్ణ రవికుమార్ యాదవ్ ప్రభుత్వ పాఠశాల లో ప్రైవేటు విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు..ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహా నాయకుల పోరాటమే మనకు స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. అంతకుముందు మహాత్మా గాంధీ అంబేద్కర్ దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. తాసిల్దారు చేతులమీదగా విద్యార్థులకు పెన్నులు నోటు బుక్కులు పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. సింగంపేటలో గ్రామపంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ సలోమి మన్యం జెండా ఎగురవేశారు. ఉప సర్పంచ్ నారాయణ రఘు సత్యానందం స్కూల్ టీచర్లువార్డు నెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్‌సీసి యూనిఫాం బహుకరణ



**రేగోడ్,ఆగస్టు15(జనంసాక్షి):**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రేగో డ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చెన్నయ గారి చక్రపాణి విద్యార్థులకు ఎన్ సీసీ యూనిఫామ్ అందజేశారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు సీట్లు పంపిణీ చేయడం జరిగినది తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ శ్యాంరావు కులకర్ణి , కాంగ్రెస్ పార్టీ నాయకులు రామాగౌడ్, శంకరప్ప, సాగర్ రెడ్డి, వార్డ్ మెంబర్ దత్తు,రేగోడు జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతంలో
# 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

- **జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..**
- **అందరి సహకారంతో అభివృద్ధిలో అగ్రగామిగా పటాన్చెరు నియోజకవర్గం**



**పటాన్చెరు ఆగస్టు 15(జనంసాక్షి):** ప్రజల సహకారం..సమష్టి కృషితో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముం దుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, ఎంపీడీవో, ఎమ్మార్వో, వివిధ సంక్షేమ సంఘాల కార్యాలయాలతో పాటు, మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక, మార్చ్ ఫాస్ట్ కార్యక్రమాలు అందరిని అలరించాయి. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరులో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించేలా పటాన్చెరులో ప్రాథమిక పాఠశాల నుండి పీజీ కళాశాల వరకు ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల సైతం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో నమ్మకంతో వారి భవిష్యత్తు కోసం కష్టపడు తున్నారని అన్నారు. నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు.

# స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయమే తెలంగాణ అభివృద్ధికి చోదకశక్తి

- **80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం**
- **ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి):** స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం అనే రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయాలతో ఏర్పడిందో, ఆ ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక అతిథిగా హాజరైన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర, ఎఫ్‌డీఓ చంద్రప్రకాశ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.చెన్నయ్య, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దేవసహాయం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా అన్ని వర్గాల ప్రజలకు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి ఫలాలను అందుకోవాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని, ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, రైతులు, యువతకు అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**జిల్లా ప్రగతిపై నివేదిక...**

అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రగతి నివేదికను ఆయన చదివి వినిపించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా



చేరవేయడానికి జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని వివరించారు. ప్రజల భాగస్వామ్యంతోనే రాష్ట్ర ప్రగతి మరింత వేగవంతమవుతుందని చిన్నారెడ్డి అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విలువలను కాపాడుతూ తెలంగాణను మరింత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి సత్కారం...**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ సినిమా శేఖరయ్య సతీమణి అంబటి లీలావతిని ముఖ్య అతిథి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శాలువాతో సత్కరించి గౌరవించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకునేలా...**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తాడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిబింబించేలా నిర్వహించిన కళాత్మక ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుని మొదటి బహుమతిని సాధించింది. నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు భారత సైనికుల సాహసాలు, దేశ రక్షణ కోసం వారు చేస్తున్న త్యాగాలను నృత్య రూపకంలో ప్రదర్శించి రెండో బహుమతి పొందారు. నాగర్ కర్నూల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు 'సమైక్య భారతం--సమగ్ర భారతం' అనే సందేశంతో భారతదేశ వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా చేసిన నృత్య ప్రదర్శనకు మూడో బహుమతి లభించింది. కేకే రెడ్డి తెలకపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతానికి నృత్య ప్రదర్శనతో అలరించగా, కల్వకుర్తి మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు 'జయహో' గీతానికి చేసిన నృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను ముఖ్య అతిథి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ





పాటిల్, ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించి మెమొంటోలు అందజేశారు. విద్యార్థులతో కలిసి ఫొటోలు దిగారు. కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్‌ను కూడా అధికారులు అభినందించారు.

**ప్రభుత్వ శాఖల స్టాళ్ల సందర్శన...**

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్య అతిథి చిన్నారెడ్డి, ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యేలు సందర్శించారు. ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అధికారులు వారికి వివరించారు. అనంతరం ప్రభుత్వ విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఆర్డీవో అర్చన, డీఎస్పీలు, జిల్లా అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, చిన్నారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెజ్జంకిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- **తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసిల్దార్ శ్రీకాంత్**
- **మండలవ్యాప్తంగా ఘనంగా వేడుకలు.. దేశభక్తి చాటిన ప్రజలు, నాయకులు**



**బెజ్జంకి,ఆగస్టు 15,(జనంసాక్షి):** బెజ్జంకి మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండలంలోని వివిధ గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. తహసీల్దార్ శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా అధికారులు,పోలీసు సిబ్బంది,కార్యాలయ సిబ్బంది తదితరులు జాతీయ జెండాకు సెల్యూట్ చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలోనూ వారి కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తి తో నినాదాలు చేశారు. పలుచోట్ల విద్యార్థులు,యువత పాల్గొని దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.

## త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా సేవలో మరింత అంకితభావంతో పనిచేద్దాం

- **వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**



**వనపర్తి, బ్యూరో ఆగస్టు 15 (జనంసాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 8.45 గంటలకు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పీ సునిత రెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో శాంతిభద్రతలు కీలకమని, పోలీసులు పూర్తి బాధ్యత, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ వారి సమస్యలను సానుకూలంగా విని, బాధితులకు న్యాయం జరిగేలా పనిచేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ అన్నారు. ప్రతి బాధితుడికి న్యాయం అందించినప్పుడే స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. భిన్న భాషలు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు.

పోలీసు విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునంద, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూర్ సీఐ శివకుమార్, సీసీఎస్ సీఐ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సిద్దిపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండా ఎగురవేసిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రభుత్వంలో అందిస్తున్న స్వచ్ఛమైన పాలనా జిల్లా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్, జిల్లా అదనపు రెవెన్యూ లక్ష్మీ కిరణ్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, మహిళా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు. ప్రజాపాలన, పారదర్శక పాలనలో స్వేచ్ఛా, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లుటకు మరోసారి పునరంకితం అవుదామని అన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి, ఆగస్టు 15 (సంగారెడ్డి):** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ పాలన లక్ష్యమని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.225 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థుల దేశభక్తి, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం వేళ సేవలకు సత్కారం

- మెదక్ జిల్లాలో 142 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు
- పోలీస్ నుంచి పంచాయతీరాజ్ వరకు.. వివిధ శాఖల ఉద్యోగులకు గుర్తింపు
- విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాలు

**మెదక్ బ్యూరో, ఆగస్టు15(జనంసాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో విధి నిర్వహణలో ప్రతిభ, అంకితభావం కనబరిచిన 142 మంది అధికారులు, ఉద్యోగులను 'బెస్ట్ ఎంప్లాయి అవార్డులకు' ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం విడుదల చేసిన జాబితాలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, విద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్టీసీ తదితర శాఖలకు చెందిన ఉద్యోగులు ఉన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించిన పోలీస్ శాఖకు చెందిన పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బందికి ఈ జాబితాలో చోటు దక్కింది. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు డి. ప్రసన్న కుమార్, జె. నరేందర్ గౌడ్, సీఐలు ఎ. వెంకట్ రాజా గౌడ్, ఎం. జార్జ్, ఎం. రేణుకతో పాటు ఆర్ఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, కాని స్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు.

రెవెన్యూ ఉద్యోగులకు గుర్తింపు రెవెన్యూ శాఖలో మెదక్ ఆర్డీవో కె. రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్లు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లతో పాటు మెదక్, తూప్రాన్, నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు పురస్కారాలకు ఎంపికయ్యారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న గఫార్ మియా, జి. రాజేశ్వరి తదితరులకు కూడా ఉత్తమ ఉద్యోగుల జాబితాలో స్థానం లభించింది. అన్ని శాఖలకు ప్రాధాన్యం

వ్యవసాయ శాఖ నుంచి ఆర్. నవీన్, జె. స్వప్న, పశుసంవర్ధక శాఖ నుంచి డాక్టర్ ఎన్. స్వప్న, ఎ. యాదయ్య, ఆడిట్ శాఖ నుంచి కె. భాను మోహన్ రెడ్డి, బీసీ అభివృద్ధి శాఖ నుంచి ఎం. ప్రణయ్ కుమార్, పౌరసరఫరాల శాఖ నుంచి టి. నర్సింహులు ఎంపికయ్యారు. విద్యాశాఖ, దేవాదాయ, విద్యుత్, అగ్నిమాపక,



మత్స్య, అటవీ, భూగర్భ జలాలు, ఉద్యానవన, గృహ నిర్మాణ, ఇంటర్మీడియట్ విద్య, భూ సర్వే తదితర శాఖలకు చెందిన ఉద్యోగుల సేవలను కూడా జిల్లా యంత్రాంగం గుర్తించింది.

**వైద్య ఆరోగ్య సిబ్బందికీ పురస్కారాలు...**

వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్ అనిల్ కుమార్, మాధవి, కర్రె ఎల్లమ్మ, శోభ, రాజ్యలక్ష్మి తదితరులు ఎంపికయ్యారు. 108/102 సేవల నుంచి కె. నర్సింహులు, ఆయుష్ విభాగం నుంచి డాక్టర్ లక్ష్మీనారాయణ మేకల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి డాక్టర్ బి. రాజేశ్వరి, డాక్టర్ వై. రామకృష్ణారెడ్డి, డి. నిర్మలకు జాబితాలో చోటు లభించింది.

**గ్రామస్థాయి సిబ్బందికీ సముచిత స్థానం...**

మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, డీఆర్డీఏ, డీపీవో విభాగాల్లో క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న ఉద్యోగులను కూడా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం విశేషం. పారిశుధ్య కార్మికులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, జూనియర్ అసిస్టెంట్లు, మల్టీపర్పస్ వర్కర్లకు సైతం గుర్తింపు లభించింది. అలాగే ప్రణాళిక, ఎక్సైజ్, ఆర్అండ్‌బీ, ఆర్టీసీ, ఎస్సీ అభివృద్ధి, ట్రెజరీ, రవాణా, గిరిజన సంక్షేమం, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ, మహిళా–శిశు సంక్షేమం, యువజన–క్రీడలు తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు పురస్కారాలకు ఎంపికయ్యారు.

ఆర్టీసీ నుంచి కండక్టర్ కె. సందీప, మెకానిక్ వి. ప్రకాశ్, డ్రైవర్ వై. చంద్రయ్య ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. జాబితాలో చివరిగా యువజన, క్రీడల శాఖకు చెందిన పి. మనీష, విద్యాశాఖ (యాంకరింగ్) నుంచి వైద్య శ్రీనివాసరావుకు చోటు దక్కింది.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, విధి నిర్వహణలో నిబద్ధత, క్షేత్రస్థాయిలో పనితీరు తదితర అంశాల ఆధారంగా వివిధ శాఖలకు చెందిన మొత్తం 142 మంది అధికారులు, ఉద్యోగులను స్వాతంత్ర్య దినోత్సవ ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు ఎంపిక చేయడం ఉద్యోగ వర్గాల్లో ఆనందాన్ని నింపింది.

## స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత

**రామచంద్రాపురం,అగస్టు 15(జనంసాక్షి):** మహనీయుల పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రామచంద్రాపురం జీహెచ్ఎంసీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎల్ఐజీ, ఎంఐజీ కాలనీలు, సీనియర్ సిటిజన్ భవన్, సర్కిల్ కార్యాలయం, వివిధ సొసైటీ కార్యాలయాలు, శారద మహిళా మండలి, వార్డు కార్యాలయాల్లో నిర్వహించిన



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహిమా హాస్పిటల్స్‌లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. అలాగే గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల కార్యాలయం, కియా షోరూం, రామచంద్రారెడ్డి నగర్, నెహ్రూ విగ్రహం, మ్యాక్ సొసైటీ, ఈఎస్ రోడ్ తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేళ మురిసిన మువ్వన్నెల జెండా



**కోహెడ ఆగస్టు 15:(జనంసాక్షి):** మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో పంద్రాగస్టును పురస్కరించుకుని మండల కేంద్రం లోని అన్ని కార్యాలయాలలో త్రివర్ణ పతాకాలను ఆయా శాఖల అధికారులు ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నవీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కిష్టయ్య, పోలీస్ స్టేషన్ లో ఎస్సై పుల్ల అభిలాష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నిమ్రా, ప్రభుత్వ జూనియర్ కళాశాల,అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేశారు.



**కోహీర్, ఆగస్టు 15 (జనంసాక్షి):** కోహీర్ మున్సిపల్ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం, ఎంపీడీఓ, ఎంఆర్ఓ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించి జెండా వందనం చేశారు.



**రామచంద్రాపురం,ఆగస్టు 15(జనంసాక్షి):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

- యూనిఫాం అంటే కేవలం ఉద్యోగం కాదు.. బాధ్యత, సేవ
- ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ముందుగా చేరేది పోలీసులే
- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**మెదక్ బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి):** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాల నుంచి స్ఫూర్తి పొంది దేశ అభివృద్ధి, ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

సమాజంలో ఎలాంటి ఘటన జరిగినా ముందుగా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజలకు రక్షణ, సహాయ సహకారాలు అందించేది పోలీసులేనని అన్నారు. అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది రెస్క్యూ టీమ్‌లా ముందుండి ప్రజలకు అండగా నిలుస్తారని తెలిపారు. పోలీసులపై కొందరు ఎందుకు ప్రతికూలంగా మాట్లాడుతున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ.. సమాజంలో పోలీసుల పాత్ర "స్ట్రిక్ట్ పేరెంట్స్" లాంటిదని అదనపు ఎస్పీ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భద్రత, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లే.. పోలీసులు కూడా ప్రజల భద్రత, రక్షణకే అత్యంత ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ట్రిపుల్ రైడింగ్ చేయకుండా నిరోధించడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకుండా చూడటం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని స్పష్టం చేశారు. ప్రాణాలను కాపాడటం, ప్రమాదాలను నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ప్రజలు పోలీసులకు సహకరించాలని, నేరాల నివారణలో భాగస్వాములు కావాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. అనుమానాస్పద కార్యకలాపాలు, సైబర్ మోసాలు లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్రబోస్, ఇన్‌స్పెక్టర్లు మహేష్, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పంద్రాగస్టు నాడే విగ్రహాలకు ముసుగులా!

- దేశనాయకులకు అవమానాలు అంటూ విమర్శలు
- విగ్రహాలకు మరమ్మతులు చేయకుండా జెండా వందనం
- అధికారుల తీరుపై విద్యార్థుల తల్లితండ్రుల ఆగ్రహం!
- ఇదే విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించే విధానం..?


పంద్రాగస్టు రోజే ముసుగు తొడిగిన స్వతంత్ర సమరయోధులు



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి)**

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ పండుగలను ఘనంగా నిర్వహించాల్సిన రోజున అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల ఆవరణలో చోటుచేసుకున్న ఘటన చర్చనీయాంశంగా మారింది. స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాలకు ముసుగులు వేసి జెండా వందనం నిర్వహించడంపై దేశభక్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంఈఓ కార్యాలయానికి ఆనుకుని ఉన్న జడ్పీ పాఠశాల ఆవరణలోని బీసీ హాస్టల్‌లో విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించే ఉద్దేశంతో ఈ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. సాధారణ రోజుల్లో పెద్దగా పట్టించుకోకపోయినా ఆగస్టు 15, జనవరి 26 వంటి జాతీయ పర్వదినాల్లో విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అయితే విగ్రహాలు కొంతకాలంగా మరమ్మతులకు గురై ఉండటంపై గతంలో పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికీ, స్వాతంత్ర్య దినోత్సవం నాటికి వాటికి మరమ్మతులు చేయించి, పూలమాలలతో అలంకరించి మహనీయుల సేవలను విద్యార్థులకు వివరించాల్సిన అధికారులు, ఉపాధ్యాయులు అందుకు భిన్నంగా వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విగ్రహాలకు ముసుగులు వేసి జెండా వందనం నిర్వహించడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను భావితరాలకు పరిచయం చేయడం పాఠశాలల బాధ్యత అని, విద్యాబోధనతో పాటు దేశభక్తి, జాతీయ నాయకుల పట్ల గౌరవభావాన్ని విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లల్లో పెద్దల పట్ల గౌరవం, వినయం, విధేయత వంటి విలువలు పెంపొందించాల్సిన అవసరం మరింత ఉందని, అందుకు పాఠశాలలు కీలక పాత్ర పోషించాలని వారు కోరుతున్నారు. జాతీయ పండుగ రోజునే మహనీయుల విగ్రహాలను నిర్లక్ష్యంగా ఉంచడం బాధాకరమని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విగ్రహాలకు తక్షణమే మరమ్మతులు చేయించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని దేశభక్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్,ఆగస్టు15(జనంసాక్షి)**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ క్యాంపు కార్యాలయంలో నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ అల్దస్ దానయ్య జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.నార్సింగి ఏఎంసీ చైర్మన్ కోట వేణు గౌడ్, నార్సింగి డివిజన్ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. నార్సింగి సర్కిల్ కార్యాలయంలో డీసీ లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో గోల్కొండ–గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మైలార్‌దేవ్‌పల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో బీజేపీ నాయకుడు అడికె రాజు అసోసియేషన్ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరించారు.



మణికొండ, నెక్నాంపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఖానాపూర్ గ్రామంలో యువ చైతన్య యూత్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ నరసింహ జెండా ఎగురవేశారు. మణికొండ డివిజన్ కెపిఆర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మణికొండ కురుమ సంఘంలో అధ్యక్షుడు చిలుకూరి బీరప్ప ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. హైదర్ గూడలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సామ ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, హైదర్షకోట్ లోని పలు డివిజన్లలో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు జరిగాయి.







కోకాపేట్‌లో బీజేపీ అధ్యక్షుడు మెండే నగేష్, కాంగ్రెస్ ప్రతినిధి ముంగి జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి, నాయకులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.